


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 16 ఆగస్టు 2025 పేజీలు 12


### జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

▶▶ త్రివర్ణ ప్రతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాలాపాన చేసిన నగరం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ▶▶ ఎస్.హెచ్.జి లకు, ట్రాన్స్ జెండర్‌లకు 290 కోట్ల ఆస్తుల పంపిణీ ▶▶ ఐదుగురు ట్రాన్స్ జెండర్‌లకు ఉద్యోగ నియామక పత్రాల అందజేత ▶▶ ఐదుగురు మహిళలకు డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీ




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):
సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శనంలో గ్రేటర్ హైదరాబాద్ ను ప్రపంచంలోనే అత్యున్నత శ్రేణి నగరంగా తీర్చిదిద్దుతున్నామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు.శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కన్నుల పండువగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తో కలిసి మేయర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె తన స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో నగరాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలు, జీహెచ్ఎంసీ అమలు చేస్తున్న పథకాలను భవిష్యత్ ప్రణాళికలను మేయర్ వివరించారు. మిగతా 2లో

### హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన

## క్రెడాయి ప్రాపర్టీ షో 2025





మాదాపూర్ మేజర్ న్యూస్ :హైదరాబాద్ మాదాపూర్ లోని హై టెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2025ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. "ఛాయిస్ ఈజ్ యోర్స్" అనే థీమ్‌తో మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ ప్రదర్శనలో 70కి పైగా రియల్ ఎస్టేట్ సంస్థలు 300కు పైగా రెరా ఆమోదిత ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్నాయి. వీటిలో అపార్ట్‌మెంట్‌లు, విల్లాలు, ప్లాట్లు, వాణిజ్య స్థలాలు ఉండగా, ప్రముఖ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, అనుబంధ రంగాల ప్రతినిధులు ప్రత్యేక ఆఫర్లతో పాల్గొంటున్నారు. మిగతా 2లో

## శేరిలింగంపల్లిలో రెపరెపలాడిన 'మువ్వన్నెల జెండా'

### మియాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మియాపూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే గాంధీ ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.ఈ వేడుకల్లో కార్పొరేటర్లు ఉప్పల పాటి శ్రీకాంత్ ,చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, నార్నె శ్రీనివాస్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ%ొ% దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిన అమరవీరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు వెళ్లాలన్నారు. దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని కొనియాడారు.ప్రజాభివృద్ధి కేంద్ర బిందువుగా, ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా ప్రజాభివృద్ధే కేంద్ర బిందువుగా, ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా సీఎం రెంవత్ రెడ్డి సుపరి పాలన సాగిస్తున్నారని ,అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దక్కుతుందని ,ప్రతి సంక్షేమ పథకం పేదవారికి చేరినప్పుడే నిజమైన స్వాతంత్రమని గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ ల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు,అభిమానులు, శ్రేయభిలాషులు పాల్గొన్నారు.

## జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలి

### –జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రారంభంలో ఆమె పోలీసులచే గౌవర వందనం స్వీకరించి తదుపరి అదనపు జిల్లా కలెక్టర్లు కదిరవన్ పలాని, జి.ముకుందరెడ్డి, డి.ఆర్.ఓ. వెంకట చారిలతోకల్సి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారులు అభివృద్దే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు. జిల్లాలో 55వేల కొత్త రేషన్ కార్డులు లబ్దిదారులకు అందజేయడం జరిగిందని,ప్రజా పాలన కేంద్రం ద్వారా గృహజ్యోతి, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడి పథకాలకింద మొత్తం 4,006 మంది లబ్దిదారులను ధృవీకరించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అందించే దిశగా మారెడ్‌పల్లి, ముషీరాబాద్, ఖైరతాబాద్, షేఖ్‌పేట్, సైదాబాద్,ఆసిఫ్‌నగర్,నాంపల్లి, తిరుమలగిరి మండలాలోని 16 కాలనీల్లో మురికి ఏరియాలను గుర్తించి,అర్హులైన పేదలకు 18 వందల ఇండ్లను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్,సికింద్రాబాద్ డివిజన్ల ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరామ్,జిల్లా సంక్షేమ అధికారులు జి. ఆశన్న,ప్రవీణ్‌కుమార్,కోటాజీ, ఇలియాస్ అహ్మద్‌తోపాటు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన్ బోట్రీ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ విజ్ఞాన్ బోట్రీ స్కూల్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైష్ణవి కాసర్ల విచ్చేసి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పద్మజ, వైస్ చైర్ పర్సన్ రాణి రుద్రమదేవి తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఇగ్నాటస్ స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ చర్చ్ గాగిల్లాపూర్ 28వ వార్డు సెయింట్ ఇగ్నిటస్ హై స్కూల్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయాల స్ఫూర్తితో ముందుకు సాగలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ సరళ, తాజా మాజీ కౌన్సిలర్లు సుధాకర్ రెడ్డి, శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్ జీతయ్య, సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి, రవీందర్ నాయక్, శ్రీకాంత్ యాదవ్, ప్రిన్సిపాల్ గాబ్రియెల్ తదితరులు పాల్గొన్నారు.

## సూరారం కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



దుండిగల్ మేజర్ న్యూస్ : సుభాష్‌నగర్ డివిజన్ సూరారం జై దుర్గా భవాని కాలనీలో శుక్రవారం కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణలు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాలనీ అసోసియేషన్ సభ్యులు యాదగిరి, శ్రీనివాస్, దొరబాబు, మహేష్, తోఫాన్, శివ, ప్రభాకర్, మహేష్, రఘు, సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, వినోద్, రవి, తదితరులు పాల్గొన్నారు.

### స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని

## మెడికవర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, మెడికవర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 'మనం సైతం' కాదంబరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నటుడు కాదంబరి కిరణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "క్యాన్సర్ ఒక భయంకరమైన వ్యాధి అనే అపోహను తొలగించి, దానిపై అవగాహన పెంచుకోవాలి. తొలి దశలోనే గుర్తిస్తే క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేయవచ్చు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా చీఫ్ ఆఫ్ బిజినెస్ ఆపరేషన్స్ మహేష్ డెగ్లూర్కర్ మాట్లాడుతూ, "క్యాన్సర్ నిర్ధారణలో ఆలస్యం చేయకూడదు. ఈ ఉచిత శిబిరం ప్రజలకు ఒక అద్భుతమైన అవకాశం. మేము అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్తమ చికిత్సను అందిస్తాము,ఈ శిబిరం ద్వారా ప్రజలకు సకాలంలో సహాయం అందించడం మా లక్ష్యం" అని తెలిపారు. మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సెంటర్ హెడ్ సువన్కర్ మాట్లాడుతూ, "ప్రజల్లో క్యాన్సర్‌పై భయాన్ని తొలగించి, సమయానికి పరీక్షలు చేయించుకోవాలనే అవగాహన కల్పించడం మా లక్ష్యం"అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ అజయ్ వరుణ్ రెడ్డి, డాక్టర్ ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు.
శిబిరంలో ఉచితంగా అందించే పరీక్షలు: మమ్మోగ్రఫీ (రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్) పాప్‌స్మియర్ (సర్వికల్ క్యాన్సర్ పరీక్ష)పీ.యూ.ఎస్ (పురుషులకు ప్రొస్టేట్ క్యాన్సర్ పరీక్ష) క్యాన్సర్ స్పెషలిస్ట్ కన్సల్టేషన్ఈ శిబిరం ప్రతి రోజు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. మరిన్ని వివరాల కోసం 040 6833 4455 నంబర్‌ను సంప్రదించవచ్చు.

## కనకటి మల్లేష్ గౌడ్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

### సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) :అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో కనకటి మల్లేష్ గౌడ్ పుట్టినరోజును మిత్రులందరు కలిసి తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు కలిసి శాలువా తో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అలైబాలై తీసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు . అనంతరం కే.మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. తన పుట్టినరోజును గుర్తుపెట్టుకుని కుటుంబ సభ్యుల మధ్య జరిపినందుకు ఆనందం వ్యక్తం చేశారు. పుట్టినరోజుకు హాజరై తనకు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమానికి దేవరుప్పుల ఆంజనేయులు, పద్మ పాండురంగం , దేవరుప్పల బాలకృష్ణ , గడ్డమీద సత్యనారాయణ, దేవరుప్పుల కుమార్ , మనోజ్ యాదవ్, నామాల కృష్ణ , పూజారి సోమయ్య గౌడ్, ప్రభాకర్, సురేష్ బాయ్, అశోక్, తండు అంజయ్య గౌడ్, దేవేందర్, దొడ్డ వెంకటేశ్వర్లు, హంశారామ్ , ఉప్పు శేఖర్, గంగాధర్ , కనకటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మొదటిపేజీ తరువాయి...** హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతున్న నేపథ్యంలో నగరంలో రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు రాష్ట ప్రభుత్వం హెచ్-సిటీ ద్వారా 7032 కోట్ల వ్యయంతో 47 ఫ్లైఓవర్లు, ఆర్.ఓ.బి లు, 10 రోడ్డు విస్తరణ పనులతో కలిపి 38 ప్రధాన ప్రాజెక్ట్ లు చేపడుతున్నాం. అట్టి పనులు టెండర్ పక్రియ పూర్తి చేసుకొని ఇప్పటికే కొన్ని పనులు కూడా ప్రారంభించాం.
గతంలో ఎస్.ఆర్.డి.పి ద్వారా చేపట్టిన 42 పనులలో 37 పనులు పూర్తి చేశాం. మిగతా 5 పనులను 2026 సంవత్సరంలో పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. నగరంలో రోడ్ల అభివృద్ధికి జీహెచ్ఎంసి పెద్ద పీట వేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 3806 రోడ్డు పనులు 1046.91 కోట్ల వ్యయంతో చేపట్టారు. అందులో 1680 రోడ్డు పనులు 485.05 కోట్ల విలువ గల పనులు పూర్తయ్యాయి.వర్షాకాలంలోవర్షపు నీరు నిల్వకుండా చేయుటకు వినూత్నంగా వాటర్ లాగింగ్ పాయింట్ల నిర్మాణం చేసి వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడం కోసం నగరంలో ఒక లక్ష కెపాసిటీ నుండి 10 లక్షల కెపాసిటీ సామర్థ్యంతో భూగర్భ సంపుల నిర్మాణాలు రూ. 14 కోట్ల వ్యయంతో 11 పనులు చేపట్టగా అందులో 10 పనులు పూర్తిచేశాం.హైదరాబాద్ ఇమేజ్ ను పెంచడానికి బ్యూటిఫికేషన్ పనులతో పాటు ఫ్లైఓవర్లు, జంక్షన్ల వంటి ప్రధాన నిర్మాణాల సౌందర్య మెరుగుదల అవసరమైన సుందరీకరణ పనులు చేపడుతున్నాం. కళాత్మక పెయింటింగ్స్, ఇన్ స్టాలేషన్ చేపట్టడం ద్వారా నగరం యొక్క ఇమేజ్ ను పెంచాం.
నగరంలో స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్, నాలా వరద వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు ముంపుకు గురి కాకుండా రక్షించే ప్రక్రియలో భాగంగా నాలాల పూడికతీత కార్యక్రమం చేపట్టాం. ఇందులో భాగంగా 581 కిలోమీటర్ల మేర స్ట్రామ్ వాటర్ డ్రెయిన్స్ లలో డి-సిల్టింగ్ పూర్తి చేశాం.
నగరంలో వర్షపు వరద కాలువ 1302 కిలో మీటర్ల పొడవు గల డ్రెయిన్స్ ను నిర్వహించబడుతున్నది. 501 కోట్ల రూపాయలతో 890 పనులు చేపట్టగా, ఇప్పటి వరకు 209 కోట్లు ఖర్చు చేసి 370 పనులను పూర్తి చేశాం.

## హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన

## క్రెడాయి ప్రాపర్టీ షో 2025



**మొదటిపేజీ తరువాయి...** ప్రారంభ కార్యక్రమంలో క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్. జయదీప్ రెడ్డి, అధ్యక్ష పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్న బి. జగన్నాథ్ రావు, ప్రధాన కార్యదర్శి కె. క్రాంతి కిరణ్ రెడ్డి, కన్వీనర్ కుర్ర శ్రీనాథ్, కో-కన్వీనర్ అరవింద్ రావు మెచినేనితో పాటు క్రెడాయ్ నేషనల్ అధ్యక్ష పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్న జి. రామ్ రెడ్డి, క్రెడాయ్ తెలంగాణ అధ్యక్షుడు ఇంద్రసేన రెడ్డి మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.ఎన్. జయదీప్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రపంచ నగరంగా ఎదుగుతూ వేగంగా విస్తరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు, అభివృద్ధి ప్రణాళికలు రియల్ ఎస్టేట్ రంగానికి ఊతమిస్తున్నాయని తెలిపారు. నగర ప్రవేశ ద్వారాల వద్ద సుందరీకరణ, అంతర్జాతీయ స్థాయి రియల్ ఎస్టేట్ కారిడార్లు, క్రీడా మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారు.బి. జగన్నాథ్ రావు మాట్లాడుతూ, హైదరాబాద్ ఐటీ, తయారీ, ఔషధ, రక్షణ రంగాల్లో పెట్టుబడులను విస్తారంగా ఆకర్షిస్తోందని, 2024లో 1 లక్ష కోట్ల గృహ అమ్మకాలు నమోదైనట్లు తెలిపారు. అమెజాన్, గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థల భారీ క్యాంపస్‌లు, మౌలిక సదుపాయాల అభివృద్ధి నగరాన్ని ముందంజలో ఉంచుతున్నాయని చెప్పారు. కె. క్రాంతి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ, నీటి వనరుల సంరక్షణ, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రభుత్వ హైడ్రా మరియు ఈగిల్ కార్యక్రమాలు కీలకమని, క్రెడాయ్ పర్యావరణహిత, సుస్థిర నిర్మాణాలకు కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రాపర్టీ షోలో కుటుంబాల కోసం వినోద కార్యక్రమాలు, లైవ్ ప్రదర్శనలు, కచేరీలు, నిపుణుల సదస్సులు, ఫుడ్ స్టాళ్లు కూడా ఏర్పాటు చేశారు. ఆగస్టు 15 నుంచి 17 వరకు హైటెక్స్ హాల్ 1, 3లో ఈ ప్రదర్శన కొనసాగనుంది. "ఛాయిస్ ఈజ్ యోర్స్ మీ కలల గృహానికి ఒక అడుగు దగ్గర" అన్న సందేశంతో నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# ఉచిత సీబీపీ,షుగర్,బీపీ,గుండె పరీక్షలు



అమీర్ పేట,మేజర్ న్యూస్:స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడానికి శ్రావణి హాస్పిటల్స్ 'నా ఆరోగ్య సవాల్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 15 నుంచి ఆగస్టు 25 వరకు వారి కేంద్రాలలో సీబీపీ, బీపీ, ఆబీఎస్, ఈసీజీ పరీక్షలను ఉచితంగా అందిచనున్నారని తెలిపారు.మై హెల్త్ ఛాలెంజ్ లో పాల్గొనడానికి,ముందుగా మీరు 7 వేల అడుగులు నడవాలి.ఆ తర్వాత శ్రావణి ఆసుపత్రికి వచ్చి బీపీ,రక్తంలో చక్కెర స్థాయి, ఈసీజీ పరీక్షలు చేయించుకోవాలి. మీ పరీక్షల ఫలితాలను 'డాక్టర్ తార' అనే కృత్రిమ మేధస్సు పరిశీలించి, ఆమోదిస్తుంది. ఫలితాలు బాగుంటే, మీకు 'హెల్తీ వారియర్ సర్టిఫికెట్' లభిస్తుంది. అంతేకాకుండా,అదృష్టవంతులైన కొందరికి లక్కీ డ్రా ద్వారా ఉచితంగా ఫస్ట్ ఎయిడ్ కిట్లు కూడా బహుమతిగా ఇస్తారు.ఈ ఛాలెంజ్‌లో పాల్గొని,మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునే ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 'మై హెల్త్ ఛాలెంజ్' అంటే కేవలం కొన్ని పరీక్షల ఫలితాలు చూసుకోవడం మాత్రమే కాదు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని మొదటి ప్రాధాన్యతగా భావించి,భవిష్యత్తులో ఏవైనా సమస్యలు రాక ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఇది ప్రజలను మరింత ఆరోగ్య వంతులుగా మార్చడానికి ఉద్దేశించిన ఒక మంచి ప్రయత్నం అని ఆయన నొక్కి చెప్పారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుంది.'మై హెల్త్ ఛాలెంజ్' కార్య క్రమంలో భాగంగా, మా రెండు ఆసుపత్రుల్లో అందిస్తున్న ఉచిత పరీక్షలను అందరూ ఉపయో గించుకోవచ్చు. ఆరోగ్యవంతులైన జీవితంతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడానికి 'హెల్త్ వారియర్స్' అందరినీ స్వాగతిస్తున్నాం" అని అన్నారు.

## కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్న కమిషనర్ వసంత





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః 79వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ కార్యలయంలో ఉత్తమ విధులు నిర్వహించిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈసందర్భంగా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న వసంత ప్రజలకు విశిష్ట సేవలు అందించారు. ఈమేరకు కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి చేతులమీదుగా కమిషనర్ వసంత ప్రశంసాపత్రం అందుకున్నారు. మున్సిపల్ కార్మికులు విజయ్‌కుమార్, రేణుకలు ప్రశంసాపత్రం అందుకున్నారు.

### వెంకటగిరిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



వెంకటగిరిలో షాప్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన నేతలు ఎండి జహంగీర్, బడుగు సతీష్, పులిరామ్ (బీజేపీ నాయకులు), నారాయణ, అశోక్, లక్ష్మణ్ తదితరులు. వెంగళరావునగర్, మేజర్‌న్యూస్:



రహ్మత్‌నగర్...79 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రహ్మత్‌నగర్ చౌరస్తాలో గల లైబ్రరీ వద్ద జరిగిన వేడుకల్లో గ్రేటర్ హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీయన్ శ్రీనివాస్, హరిబాబు, మహేష్ , వెంకటేష్ యాదవ్, మహేందర్, జనకీరామ్, సునిత, స్థానిక పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





రహ్మత్‌నగర్... కృష్ణవేణి హైస్కూల్‌లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ముఖ్యఅతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్‌పల్ సాజిద్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



రహ్మత్‌నగర్... బీఆర్ఎస్ నాయకురాలు, మాగంటి గోపీనాథ్ సతీమణి సునిత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాకు వందనం సమర్పించి పార్టీ నేతలకు, కార్యకర్తలకు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్, రాకేష్ , కేవీఎన్.రెడ్డి, చింటు, పెద్ద సంఖ్యలో స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో ఘనంగా పంద్రాగష్టు వేడుకలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో పంద్రాగష్టు వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కాలనీ సంక్షేమ సంఘాలు, కాలనీలలో కాలనీల ప్రతినిదులు, నాయకులు జాతీయ జెండాలను ఎగుర వేసి త్యాగమూర్తులను స్మరించుకున్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల, సాహెబ్‌నగర్ ప్రైమరీ పాఠశాల,బిఎన్‌రెడ్డినగర్ పేస్ -1, వైదేహినగర్, బిఎన్‌రెడ్డినగర్ ఫేస్ -3, వీరాంజనేయ కాలనీ, లుంబిని ఎలైట్స్, వివేకానంద కాలనీ, పోలీస్‌కాలనీ, బృందావన్ మెడోస్, శాంతినికేతన్ మానసిక వికలాంగుల పాఠశాల, శ్రీ శ్రీనివాసకానీ, గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ, రంగారెడ్డి కాలనీ, దుర్గాపోచమ్మ ఆటో యూనియన్ ఎస్‌కెడినగర్, పద్మావతీ కాలనీ, వూ స్కూల్ బ్యాంక్ కాలనీలలో పంద్రాగష్టు వేడుకల నిర్వాహకుల ఆహ్వానం మేరకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై జాతీయ జెండాలను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతి నేతల త్యాగాలను గుర్తు చేస్తు, అమరుల స్ఫూర్తితో మంచి సమాజ నిర్మాణం కోసం నేటి యువత ముందుకు సాగాలని ఈ సందర్భంగా మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిత్రాంజన్, నందకిషోర్, శశికాంత్, బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పవన్‌రెడ్డి, బిజె వైఎం అధ్యక్షులు సురేష్‌కుమార్, ఎస్సీ మోర్చా సెక్రటరీ దుర్గాప్రసాద్, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆలయ కమిటి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మి గణపతి దేవాలయం ఆవరణ లో ఆలయ కమిటి వారి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతి నేతల త్యాగాలను గుర్తు చేసుకుంటు అమరుల స్ఫూర్తితో శాంతి సమాజం కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బి. అశోక్‌కుమార్‌గౌడ్, వైస్ చైర్మన్ మిట్టా రామ్మోహన్, జనరల్ సెక్రటరీ డాక్టర్ ప్రభాకర్, లక్ష్మారావు, బాలేశ్వర్, వి. సురేష్, బ్రహ్మం, అశోక్‌కుమార్, సులోచన, ఆలయ పురోహితులు పాల్గొన్నారు.

### ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ అనాధ ఆశ్రమం ఆధ్వర్యంలో.....



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్ః 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ అనాధ ఆశ్రమంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టీ క్యాట్ అధ్యక్షులు చేకూరి వెంకటరమణ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాస్ అధ్యక్షులు మేడిశెట్టి రాకేష్,ప్రధాన కార్యదర్శి భద్రేశ్వర్,కోశాధికారి సి.ఏ. అనిల్ నాయర్,ఎం. కృష్ణ,డి. జగదీష్ పాల్గొన్నారు.

### నలందా హైస్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్‌లోని నలందా హైస్కూల్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా నలందా విద్యా సంస్థల డైరెక్టర్ మంతెన సూర్యనారాయణ కాశ్యప్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



రహ్మత్‌నగర్... శ్రీరాంనగర్ చౌరస్తాలో జరిగిన స్వాతంత్ర దినోత్సవం సంబురాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అజారుద్దీన్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి చిన్నారులకు బహుమతులను అందజేశారు.

### గుడిమల్కాపూర్‌లోగల రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ....



సిటీబ్యూరో, మేజర్ న్యూస్ః79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గుడి మల్కా పూర్ పూల మార్కెట్ సమీ పంలోగల రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఏగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు దేశాయి సుదర్శన్,రమేష్ కోడిచెర్ల,యు.రాములు,ప్రేమ్‌దాస్,డా. రమేష్, నాగపురి శివకుమార్,గోవింద్,శ్రీనివాస్ నాయీ తదితరులు పాల్గొన్నారు.

# జలమండలిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి**



హైదరాబాద్ మేజర్ న్యూ (సిటీ ప్రతినిధి): జలమండలిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ వేడుకలకు ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. జలమండలి వినియోగదారులు, ఉద్యోగులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఈడీ మయాంక్ మిట్టల్, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, సీవీవో గ్యానేందర్ రెడ్డి, సీజీఎంలు, యునియన్ నాయకులు, ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా లీగల్ సెక్షన్‌లో తహసిల్దార్ ఎం. నర్సయ్యకు కాంమెన్‌డేషన్‌ను అందజేసిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి





సిటీబ్యూరో, మేజర్ న్యూస్ః 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్‌లోని లీగల్ సెక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ ఎం. నర్సయ్యకు,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా కామ్‌మెన్‌డేషన్ సర్టిఫికేట్‌ను అందజేసి,అభినందించారు.

# సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 15 : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రవీంద్ర భారతి లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి డా. సముద్రాల వేణుగోపాలాచారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ న్యాయమూర్తి, సుప్రీమ్ కోర్టు సీనియర్ న్యాయవాది నేరెళ్ళ మాల్యాద్రి, అష్టావధాని, తెలుగు విశ్వవిద్యాలయ పురస్కార గ్రహీత సురభి శంకర శర్మ , ప్రముఖ కూచిపూడి నృత్య గురువు రేణుకా ప్రభాకర్, ప్రముఖ సినీ నిర్మాత జి.విజయ్ కుమార్, సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమి అధ్యక్షురాలు కళాస్రవంతి డా. దేవసేన తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు రేణుకా ప్రభాకర్ శిష్యులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

PUBLIC NOTICE
IN THE COURT OF THE
HON'BLE VIII JUNIOR CIVIL
JUDGE: CCC:
AT HYDERABAD
O.S.NO. 3174 OF 2025
Between:
AmarjeetKaur and others ...Plaintiffs
And
All Concerned ...Defendants
Please take notice that the petitioner has filed the above suit to declare the plaintiffs as the legal heirs of Late Virender Kumarvide O.S. No 3174 of 2025 on 09-09-2025 on the file of VIII Junior civil judge, city civil court, Hyderabad, Any persons having objections may appear before the above-named court at 10.30 am on the said date either in person or through an advocate, failing which the matter will be heard ex-parte and orders will be passed on merits. Hence this notice.
//BY THE ORDER OF THE COURT//
SD/- Narayandasjhawar
Advocate
Hyderabad, Telangana.
Cell: 9440009495
9908336554

## జుమ్మెరాత్‌బజార్‌లోని సంగర్ జాతి సమాజ్ ఆధ్వర్యంలోస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్:79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జుమ్మెరాత్‌బజార్‌లోగల సంగర్ జాతి సమాజ్ సంఘ్ కార్యాలయంవద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆర్. వాగ్మారే,అధ్యక్షులు ఎం.జితేందర్,ఉపాధ్యక్షులు శివశంకర్,పి. సురేందర్,ప్రధాన కార్యదర్శి మున్నాలాల్ కోకా,కార్యదర్శి ఎం. అశోక్,టి. శంకర్‌లాల్, జె.శేఖర్,నర్సింగ్‌రావు,కె.రమేష్,జగత్ దాస్,నర్సింగ్ మారుతి,నర్సింగ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### పురానాపూల్ చౌరస్తావద్ద స్వర్గీయ కుందన్‌లాల్ జైస్వాల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్:79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పురానాపూల్ చౌరస్తావద్ద ప్రముఖ సంఘ సేవకులు స్వర్గీయ కుందన్‌లాల్ జైస్వాల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘ సేవకులు రాజేందర్‌కుమార్ జైస్వాల్ ప్రత్యేక జాతీయ పతాకాన్ని ఏగురవేసి,జాతీయ గీతాన్ని పాడారు. ఈ కార్యక్రమంలో వీరేందర్ ప్రసాద్,రవీందర్,జితేందర్,అంజలి జైస్వాల్,వినయ్ రాజ్‌వర్ధన్ జైస్వాల్,బి.జె.పి.నేత పి.శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### డిప్యూటీ తహసిల్దార్ ఎం.డి.మన్సూర్ అలీ సిద్ధిఖీకు కాంమెన్‌డేషన్‌ను అందజేసిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చార్మినార్ మండలంలో డిప్యూటీ తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.డి.మన్సూర్‌అలీ సిద్దిఖీ, ప్రత్యేకంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి చేతులమీదుగా ప్రత్యేకంగా కామ్‌మెన్‌డేషన్ సర్టిఫికేట్‌ను అందుకున్నారు.

### త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం

- మక్తల ఫౌండేషన్ అధ్యక్షుడు జలంధర్ గౌడ్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : స్వాతంత్య సమరయోధుల పోరాటబలం,అమరవీరుల త్యాగ ఫలం,బ్రిటిష్ పాలకులపై సాధించుకున్న ఘన విజయం మన స్వతంత్య దినోత్సవం అని మక్తల ఫౌండేషన్ అధ్యక్షుడు జలంధర్ గౌడ్ అన్నారు.రాంగోపాల్ పేట్ నల్లగుట్ట ప్రభుత్వం పాఠశాలలో 300 మీటర్ల జాతీయ జెండాను విద్యార్థులు పాఠశాల నుండి నల్లగుట్ట మార్కెట్, జె లైన్, చుట్టాల బస్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి తిరిగి పాఠశాల వరకు ర్యాలీ చేశారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్, వివిధ పార్టీల నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. శుక్రవారం ఉదయం డివిజన్ పరిధిలోని ఆయా కాలనీలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్కూళ్లలో జెండా పండుగను నిర్వహించుకున్నారు. సత్యానగర్ కాలనీలో జరిగిన వేడుకల్లో ప్రెసిడెంట్ కాడిగల్ల శ్రీనివాస్ జెండా ఎగురవేశారు. ఈ వేడుకల్లో కాలనీ వాసులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కత్తుల కృష్ణమూర్తి ఎండి జిల్లాని, రహీం శ్రీనివాస్ రాజు, శక్తి, శ్రీశైలం, నరసింహ, ప్రసన్న ససునీత,విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన తిరంగా జెండా



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం లోని మనసురాబాద్, నాగోల్ డివిజన్లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాలయాల్లో, కాలనీలలో జాతీయ జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. స్కూల్ లలో నిర్వహించిన కార్యక్రమాల్లో చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మెంబర్లు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### మొహమ్మద్ క్యాప్ మార్ట్ ఆధ్వర్యంలో

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని మదీనా సర్కిల్ వద్ద మొహమ్మద్ క్యాప్ మార్ట్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ లోక్‌సభ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ పతాకానికి వందనం చేసిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా నోవార్ పీస్ ఇన్ ద వరల్డ్ అన్న నినాదంతో కూడిన బెలూన్స్ ను ఎగరవేశారు. ఈ సందర్భంగా మొహమ్మద్ క్యాప్ మార్ట్ యజమాని ఇలియాస్ బుఖారి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు జరగకుండా శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ క్యాప్ మార్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో, మేజర్ న్యూస్: స్వాతం త్ర్య దినోత్స వాన్ని పుర స్కరిం చుకుని శుక్రవారం నాంపల్లి గృహకల్పలోని టిఎన్‌జిఓస్ హైదరాబాద్ జిల్లా కార్యాలయంవద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ, నేతలు కస్తూరి వెంకట్,కురాడి శ్రీనివాస్, కె.ఆర్.రాజ్‌కుమార్,డబి.శంకర్,నాల్గవ తరగతి సంఘం నేతలు దాస్య నాయక్, ఖాదన్ హసన్,వర్కల సత్యనారాయణతోపాటు వైదిక్,ముఖీమ్ ఖురేషి, ఏ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్,తూముకుంట రాజు,కృష్ణ, రాజ్‌కుమార్, ఆంజయ్యగౌడ్,సాజిద్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య వనస్థలిపురం పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ ఘనంగా రైజింగ్ ఇండియా ర్యాలీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:వనస్థలిపురం లోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా రైజింగ్ ఇండియాకి సంబంధించి ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏ.జి.ఎం టి. సతీష్, ఆర్. ఐ వెంకటరెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ జితేందర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ.జి.ఎం సతీష్ మాట్లాడుతూ రైజింగ్ ఇంటే వృద్ధి చెందుతున్న భారత దేశం లేదా ఎదుగుతున్న భారత దేశం అని, భారత దేశం యొక్క ఆర్థిక, సాంకేతిక, సామాజిక రంగాలలో అభివృద్ధిని సూచిస్తుందని వివరించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారత్ ఒకటిగా, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా,య సాంకేతిక పరిజ్ఞానంలో అగ్రగామిగా పరిగణించబడుతుందని, ఈ కారణంగానే రైజింగ్ ఇండియా అనే పదం వినబడుతుందని తెలిపారు. ఈ అంశానికి సంబంధించి జాతీయ నాయకుల పోస్టర్ తయారీ, ఫేవరెట్ జాతీయ నాయకులకు సంబంధించి వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు, నిర్వహించించి అందులో భాగ ప్రదర్శించిన వారికి ఏ.జి.ఎమ్ సతీష్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డీన్ మహేష్, ఏ.ఓ. మల్లేష్, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ జ్యోతి, ఐపిఎల్ ఇన్‌ఛార్జ్ శ్రీనివాస్,ప్రైమరీ ఇన్‌చార్జ్ సునీత, ప్రైమరీ ఇన్‌చార్జ్ దుర్గ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

## జాతి నేతల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

### బిఎన్‌రెడ్డినగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జి.సుధాకర్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఆంధ్రకేసరినగర్ కాలనీలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జి. సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సుదాకర్‌యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాలనీ యువత తో కలిసి మొక్కలు నాటి, మిఠాయిలు పంచిపెట్టారు. జాతి నేతలను స్ఫూర్తిగా తీసుకొని మంచి సమాజ నిర్మాణం కోసం యువత ముందుకు సాగాలని ఈ సందర్భంగా సుదాకర్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో శశిధర్‌రెడ్డి, రఘుయాదవ్, జతిన్ యాదవ్, నితిన్ యాదవ్ , ఆరుణ్, మణిదీప్, నిఖిల్ రెడ్డి, సాయిగౌడ్ పాల్గొన్నారు.



ఎర్రగడ్డ.. 79 స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నేత, రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి స్థానికంగా ఉన్న పలు బస్తీలలో అలాగే ఎర్రగడ్డ డివిజన్ ఆనంద్‌నగర్ కాలనీలో జాతీయ జెండాను ఆవిష్కరించి భారతదేశ స్వాతంత్రం కోసం ఆ నాటి పోరాట యోధులు చేసిన త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు మోసిన్ ఖురేషి , ఎర్రకృష్ణ కుమార్, సర్దార్, ఖాజా పాష , ఆకాష్ , రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డ.. బోరబండ డివిజన్ పరిధి ఎన్ఆర్ఆర్ పురం తదితర బస్తీలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవం సంబరాల్లో స్థానిక కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి విముక్తి కల్పించిన ఈ 15 ఆగస్టు తేది భారత దేశ ప్రజలకు పెద్ద పండుగ లాంటిది. మనకు స్వేచ్ఛ కల్పించిన ఆ నాటి త్యాగ మూర్తులను దేశ ప్రజలు ఎప్పటికి గుర్తు చేసుకోవాల్సిన అవసరముందని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమరయోధులను స్మరించుకోవాలి

**అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, మాజీ మేయర్ మేకల కావ్య**



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధులను స్మరించుకోవాలని బీఆర్ఎస్ జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు భాషవోని కొండల్ ముదిరాజ్, మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. శుక్రవారం బాలాజీనగర్‌లోని సీఎంఆర్ ఆసుపత్రి పక్కన బీఆర్ఎస్ పార్టీ కార్యలయం వద్ద జాతియ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ...నిస్వార్ధంగా సేవ చేయడమే నిజమైన దేశ భక్తి అని, స్వాతంత్ర సమరంలో కీలక పాత్ర పోషించిన బాపూజి మార్గం అందరికి అనుసరణీయమన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ ఆలూరి సగీతరాజశేఖర్, మాజీ కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, నాయకులు మహేష్‌గుప్త, ఆశోక్ ప్రజాపతి, ప్రసాద్‌గౌడ్, బాలస్వామి, సుధాకర్‌చారి, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లస్వామి, నర్ర మహేష్, ప్రకాష్, ఖాసీం, పూజారి రాజు, హైమద్ పాషా, శేఖర్‌బాబు, సోమయ్యగౌడ్, సంతోష్‌చారి, శ్రీరాములుచారి, సాదిక్, మతిన్, భార్గవరాం, నర్శింహులు,కోమురయ్య, మహేందర్‌యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

## రెనోవా ఎన్ఐజిఎల్ హాస్పిటల్స్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని రెనోవా ఎన్ఐజిఎల్ హాస్పిటల్స్, హైదరాబాద్ బంజారాహిల్స్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిథులుగా స్రవంతి పెదిరెడ్డి, డైరెక్టర్, రెనోవా గ్రూప్ అఫ్ హాస్పిటల్స్, డా. నమ్రత శర్మ, డైరెక్టర్, రెనోవా ఎన్ఐజిఎల్ హాస్పిటల్స్, డా.కళ్యాణి బిక్కాసాని, డైరెక్టర్, రెనోవా ఎన్ఐజిఎల్ హాస్పిటల్స్, నీలిమా ఓడెల, డైరెక్టర్, రెనోవా ఎన్ఐజిఎల్ హాస్పిటల్స్, కలిసి జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం హాస్పిటల్ సెక్యూరిటీ సిబ్బంది మార్చ్ ఫాస్ట్ చేయడం ద్వారా వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డా. ఆర్ వి రాఘవేంద్ర రావు, డైరక్టర్,సీనియర్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు అండ్ లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ ,రెనోవా ఎన్ఐజిఎల్ హాస్పిటల్స్, డా.రాకేష్ శర్మ, డైరెక్టర్, రెనోవా ఎన్ఐజిఎల్ హాస్పిటల్స్, డా.పాలంకి సత్య దత్తాత్రేయ, డైరెక్టర్,చీఫ్ అఫ్ మెడికల్ ఆంకాలజీ సర్వీసెస్, రెనోవా సౌమ్య క్యాన్సర్ సెంటర్, కారా?నా,డా.యుగంధర్ శర్మ, సీనియర్ కన్సల్టెంట్ హెడ్ డిపార్టుమెంట్ అఫ్ రేడియేషన్ ఆంకాలజీ, రెనోవా సౌమ్య క్యాన్సర్ సెంటర్, కారా?నా,డా.రవి కిరణ్,కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, రెనోవా ఎన్ఐజిఎల్ హాస్పిటల్స్, డా. రాధాకృష్ణ రావు సాగి, సీఈఓ,రెనోవా మిడ్ లెవల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, రవీంద్రనాథ్ గరగ, సిఓఓ రామసుబ్బా రెడ్డి కొమ్మన, సెంటర్ హెడ్, రెనోవా ఎన్ఐజిఎల్ హాస్పిటల్స్,వైద్యులు, నర్సింగ్ ,పారామెడికల్,అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ ఓల్డేజ్‌హోంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని ఆదర్శ ఓల్డేజ్‌హోం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓల్డేజ్ హోం నిర్వహకులు బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు సబ్ ఇన్‌స్పెక్టర్లు రాంనాయక్, బి మమత మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ వార్డు సభ్యులు బండకింది ప్రసాద్‌గౌడ్ తదితరులు హజరై జాతీయ జెండాను ఎగురవేశారు. చిత్రం పటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్దులు, అనాదాలకు పండ్లు, మిఠాయిలు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు శంకర్, నర్శింహ, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, హైమద్ పాషా, బాలస్వామి, భార్గవరాం, పర్శరాములు, యాకయ్య, రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## నరేంద్ర మోడీకి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు - గిర్మాపురం భాస్కరాచారి



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు గోపాలపురం ప్రకాష్ గారు జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కరాచారి, ఉపాధ్యక్షులు కటకం చక్రపాణి, కోశాధికారి బోనాల శ్రీనివాస్ మరియు మిగతా కార్యవర్గం అందరూ పాల్గొనడం జరిగినది.

## జిల్లా విద్యాశాఖలో ఎగిరిన మువ్వన్నెల జెండా



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. త్యాగాలతో సాధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. రెండు శతాబ్దాల బ్రిటిష్ పాలనను సమరయోధులు, దేశ ప్రజలు ఐక్యంగా ఎదిరించి మనకు స్వేచ్ఛా ఫలాలు అందించారని తెలిపారు. టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ ప్రెసిడెంట్ కె ఆర్ రాజ్ కుమార్, ప్రియ, ఠాగూర్, జాయింట్ సెక్రెటరీ రమేష్, సుదర్శన్, శ్రీనివాస్ బాబు, పబ్లిక్ సెక్రటరీ అరుణ జ్యోతి ,యోగి, ఎగ్జిక్యూటివ్ సూపరింటెంట్ జి రాజ్ కుమార్, ప్రవీణ ,చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు

## దేశభక్తికి ప్రతి ఒక్కరం దాసోహం కావాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :దేశభక్తికి ప్రతి ఒక్కరం దాసోహం కావాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని హిమాయత్ నగర్ డివిజన్లోని పలు బస్తీలలో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ తో కలిసి జాతీయ జెండాలను ఎగరవేశారు. సమరయోధుల త్యాగాలతో లభించిన స్వాతంత్ర ఫలాలను కాపాడుకోవాలని అన్నారు. డివిజన్లోని పలు బస్తీలలో వివిధ కమిటీల ఆహ్వానం మేరకు కార్పొరేటర్ పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామన్ గౌడ్ మాట్లాడుతూ.. అందరం ఐక్యమత్యంతో కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా దేశమే అజెండాగా జాతీయ జెండాను రెపరెపలాడించాలని కోరారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్:బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా, సీఐ నర్సింహా రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధులకు, త్యాగమూర్తులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకల్లో భాగంగా, సీఐ నర్సింహా రాజు ఈ కార్యక్రమంలో డిఐ సక్రమ్, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్యతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రతిభకు సత్కారం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్: నగరానికి చెందినబతుకమ్మ ఫౌండేషన్ ప్రతిభకు సత్కారం చేసింది బతుకమ్మ ఫౌండేషన్ లక్ష్యమని, చిన్నారులకు సహకరిం చడం పల్లె పల్లెల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను, పరిస్థితులను దాటుకొని వెలుగులోకి వచ్చే విద్యార్థులను ప్రోత్సహించడం తమ లక్ష్యమని బతుకమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దాచేపల్లి బుచ్చయ్య(శేఖర్) మరియు అధ్య క్షురాలు డాక్టర్ బండారు సుజాత శేఖర్ తెలియజేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సంద ర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,చౌటుప్పల్ ప్రాంగణంలో నిర్వహించిన జెండా కార్య క్రమంలో వారు పాల్గొని 2024/ 25 సంవత్సరంలో ఈ పాఠశాల ద్వారా పదవ తరగతి పరీక్షలు హాజరై అత్యున్నత మార్కులు సాధించిన మొదటి ముగ్గురు చరణ్, భార్గవ్, మానస లను శాలువా, వెండి బిళ్ళ మరియు బతుకమ్మ ఫౌండేషన్ సర్టిఫికెటుతో సత్కరిం చారు.



డాక్టర్స్ కాలనీ కమ్యూనిటీ హాలు రోడ్ నెంబర్ 6 శివసూర్య రామాలయం ముందు 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా డాక్టర్ డి రాములు జాతీయ జెండాను ఆవిష్కరించారు. రామ మూర్తి, వన్నాడీ శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, రామా చార్యులు, ఉమామహేశ్వర రావు, పర్యవేక్షణ లో ఈ కార్యక్రమము నిర్వహించారు. కార్యక్రమంలో దయాకర్, నగేష్, టి శ్రీనివాస్, చంద్రయ్యా, నరేష్, రామచ%శీ%ద్రయ్యా, రామన్ గౌడ్, అనంతరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కృష్ణ, సరిత, సంధ్య, నిత్య, వాణి, ప్రశాంతి, తదితరులు పాలుగోన్నారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్



79వ స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా హస్తి నాపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అందోజు సత్యం చారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్య క్రమంలో ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.కర్మన్ ఘాట్ మేజర్ న్యూస్.



79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చంపపేట్ డివిజన్ పరిధిలో బైరమల్ గూడా చౌరస్తా, కర్మన్ ఘాట్ ఓల్డ్ విలేజ్, చంపాపేట్ జిహెచ్ఎంసి వార్డ్ కార్యాలయాలలో కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ్ గౌడ్, యోగిరాజ్, అనిల్, కళ్యాణ్, బసంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యాలయంలో పార్సిగుట్ట 79వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు.



సీతాఫలమండి, మేజర్ న్యూస్: స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి.



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీజేపీ నాయకుడు అంబాల రాజేశ్వర్ ఆధ్వ ర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

## దేశభక్తి ఉత్సాహంతో స్వాతంత్ర్య వేడుకలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ :దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో దేశభక్తి ఉత్సాహం ఉట్టిపడింది. సోమాజిగూడ డివిజన్‌లోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద సోమలు డివిజన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దినేష్, విశ్వనాథ్, రాజు యాదవ్, ఇబ్రహీం, ప్రవీణ్, పరమేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి గీతాలతో ప్రారంభమైన ఈ వేడుకలో స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. ఇక బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 11లో టిపిసిసి జనరల్ సెక్రటరీ డాక్టర్ వెంకట గోవిందరావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం స్థానిక పారిశుద్ధ కార్మికులను సత్కరించి, బహుమతులను అందజేశారు. స్వచ్ఛమైన భారత నిర్మాణంలో వారి సేవలను ప్రశంసిస్తూ, సమాజంలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పట్ల అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పౌరులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవప్రదంగా వందనం చేశారు.

## అమరుల త్యాగ ఫలం –నేటి మన స్వేచ్ఛా వాయువులు

### బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పుర స్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కలనీ సంక్షేమ సంఘం నాయకుల ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి పలు కాలనీలలో జరిగిన పంద్రాగష్టు వేడుకలలో పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ దేవరాయనగర్ కాలనీ, వైదేహినగర్ నార్త్, శ్రీ వెంకటేశ్వర కాలనీ, సాహెబ్‌నగర్ క్రాంతియుజవన సంఘం, గాయత్రినగర్, వనస్థలిపురం ప్లంబర్ అసోసియేషన్, పాపిరెడ్డి కాలనీ, గాయత్రినగర్ ఫేస్ –3, సాహెబ్‌నగర్ వీకర్‌సెక్షన్ కాలనీ, వనస్థలిపురం ఆటో యూనియర్ ల ఆధ్వర్యలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అరవింద్‌రెడ్డిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది తమ ప్రాణాలను త్యజించారని వారి త్యాగ ఫలమే నేటి మన స్వేచ్ఛా వాయువులు అని ఈ సందర్బంగా అరవింద్‌రెడ్డి తెలిపారు.

## త్యాగధనుల పుణ్య ఫలం – నేటి మన స్వేచ్ఛా వాయువులు

### వనస్థలిపురం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి తమ ప్రాణాలను తృణ ప్రాయంగా వదిలిన అమరుల స్ఫూర్తిని నేటి యువత అందిపుచ్చుకోవాలని తద్వారా శాంతి సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్ తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఏ టైప్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం వారి ఆహ్వానం మేరకు పంద్రాగష్టు వేడుకలకు లగ్గోని శ్రీధర్‌గౌడ్ ఆత్మీయ అతిధిగా హాజరై స్వాతంత్ర్రం వచ్చిందని సంబర పడడం కదు మంచి సమాజ నిర్మాణం కోసం, దేశ అభ్యున్నతి కోసం ముందుకు సాగాలన్న పెద్దల సూక్తిని గౌరవిస్తు అందుకనుగుణంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఆనంద్‌రాజ్, కాలనీ కార్యదర్శి సతీష్‌కుమార్, ఆలయ కమిటి అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, కార్యదర్శి సత్యనారాయణ, బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ మహిళా అధ్యక్షురాలు లతాఆనంద్‌రాజ్, నాయకులు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లైఫ్ కేర్ ఆసుపత్రిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించిన ముద్దగౌని సతీష్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా బిఎన్‌రెడ్డినగర్ లోని లైఫ్ కేర్ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్లికార్జున భ క్త సమాజం అధ్యక్షులు, బిసి సంక్షేమ సంఘం నాయకులు ముద్దగౌని సతీష్‌గౌడ్ ముఖ్య అతిదిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగధనులను స్మరించుకుంటు వారు చూపిన మార్గంలో పయనిస్తు శాంతి సమాజం కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ముద్దగౌని సతీష్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసపత్రి మేనేజ్‌మెంట్, వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రినగర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### మహనీయుల త్యాగాలు మరువలేనివి ః నేనావత్ సూర్య నాయక్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ గాయత్రినగర్ కాలనీలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేనావత్ సూర్యనాయక్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్ ఈ కార్యక్రమంలో ఉపా. ద్యక్షులు నరసింహరెడ్డి, జనరల్ సెక్రటరీ చైతన్యరెడ్డి, ట్రెజరర్ భరద్వాజ, కార్యవర్గ సభ్యులు రమేష్ బత్తిన, శ్రీకాంత్ నాయక్, నాగేందర్, అడ్వైజరీ కమిటి సభ్యులు శివరామక్రిష్ణ, బసయ్య, ప్రసాద్ అన్నవరపు, కాలనీ సభ్యులు మదు, శర్మ, రామ్‌నాయక్, అజిత్, వాసు, లక్ష్మణ్, సక్రునాయక్, బాలు నాయక్, ప్రవీణ కుమార్, నరసింహనాయక్, లక్‌పతినాయక్, అజయ్‌కుమార్, కమరుద్దిన్, ఈశ్వర్‌రావు, నాగరాజు, శ్రీకాంత్‌నాయక్, వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

## గన్ ఫౌండ్రిలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : త్యాగాలతో సిద్ధించిన స్వాతంత్రాన్ని ప్రతి ఒక్కరం కాపాడుకోవాలని గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ అన్నారు. శుక్రవారం పంద్రాగస్టు వేడుకలను డివిజన్లోని పలు బస్తీలలో జాతీయ జెండాను ఎగరవేసి పండగల జరిపారు. డివిజన్ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీశ్వ ఓం ప్రకాష్ మాట్లాడుతూ... దేశం కోసం ప్రాణాలు అర్పించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోని విచ్ఛిన్న శక్తులకు ప్రతి పౌరుడు ఒక సైనికుడై బుద్ధి చెప్పాలని కోరారు. పరాయి పాలకులు దేశాన్ని తాకేందుకు భయపడే విధంగా దేశంలోని ప్రజలు దేశభక్తితో నిరంతరం నిండి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వివేక్ , రాకేష్ ,శ్రీకాంత్, జ్ఞానేశ్వర్, నిర్మల్ రాజ్, మనోజ్ ,సురేందర్, సాయినాథ్, సాయి గౌడ్, సుధాకర్ ,రంజిత్, పరమేష్ ,విజయ్ సింగ్ ,మజార్, మహేష్, కావ్య ,రేఖ, విమల, కేశవి, శిరీష, బస్తీ వాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో జండా వందనం ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాదు జిల్లా( కింగ్ కోఠి) ప్రభుత్వ ఆసుపత్రి లో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సంతోష్ బాబు జాతీయ జెండాను ఎగరవేసి వైద్యులు, ఇతర సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐక్యమత్యంతో కూడిన భారతీయుల పోరాటాల ఫలితంగానే స్వాతంత్రం లభించిందని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి ఉండాలని, ప్రతి పనిలో ఐక్యత చూపాలని ఆయన కోరా రు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ సాధన, గైనిక్ హెచ్ ఓ డి డాక్టర్ జ్యోతిర్మయి, సివిల్ సర్జన్ డాక్టర్ వెంకటేష్, షాహిదా బేగం, వివిధ విభా గాల వైద్యులు, స్టాఫ్ నర్స్ సూపరిండెంట్ లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్.



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజవర్గంలోని పలు డివిజన్‌లలోని స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకుడు వల్లారపు శ్రీనివాస్.




సీతాఫలమండి, మేజర్ న్యూస్: స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న నాగులూరి ప్రముఖ పారిశ్రామికవేత్త కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగులూరి సాయిబాబా.

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి




సీతాఫలమండి, మేజర్ న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ మేయర్ 79 వ భారత స్వాతంత్ర దినోత్సవం వేడుకలు శుక్ర వారం సీతాఫల మండిలో జరిగిన వేడుకల్లో బండా కార్తీక చంద్రారెడ్డి పాల్గొన్నారు.



సీతాఫలమండి, మేజర్ న్యూస్: స్వాతంత్ర దినో త్సవ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు స్వరూప రవిప్రసాద్ గౌడ్.

## బెస్ట్ ఎంప్లాయ్!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఆర్టీసీలో డ్రైవర్ గా ఉద్యోగం చేస్తున్న మల్లికెడి రాములు ను ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఘనంగా సన్మానించారు. బాధ్యతాయుతంగా ఉద్యోగం చేస్తూనే 2019 నుండి సినారే కళా పీఠం సంస్థను ఏర్పాటు చేయడం పై ఎండీ హర్షం వ్యక్తం చేశారు.ప్రమాదాలు లేకుండా డ్రైవింగ్ చేస్తున్న ఉద్యోగులను గుర్తించి తన సంస్థ ద్వారా సత్కరించడం అవార్డ్స్ ఇవ్వడం గొప్ప విషయమన్నారు.సికింద్రాబాద్ రీజియన్ లో చాలామంది ఉద్యోగులను మల్లికేది సత్కరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.సొంత ఊరు లో తాను చదువుకున్న బడిని దత్తత తీసుకుని బడి ప్రగతికి పాటుపడటం పెద విద్యార్థులను ఆదుకోవడం ప్రతిభ చూపే స్టూడెంట్స్ ని ప్రోత్సాహించడం చేస్తున్న రాములు కు సజ్జనారు అభినందనలు తెలిపారు.?,5000/–నగదును సత్కారాన్ని చేసి మల్లికెడు రాములు స్ఫూర్తి ని కొనసాగించాలని కోరారు.ఉద్యోగులకు రాములు ఆదర్శమని ప్రశంషించారు! బస్ భవన్ లో జరిగినఆగష్టు 15 వేడుకల్లో ఎండీ సజ్జనార్ చే మల్లికేడి ఫ్యామిలీ సత్కారం పొందింది!

## వివేకానంద నగర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారత స్వాతంత్ర్య సమరాన్ని నిరాయుధ, శాంతియుత పద్ధతిలో మహాత్మాగాంధీ నడిపారని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు.79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ లోని బాగ్అమీర్ వార్డ్ కార్యాలయం, మాధవరం కాలనీ కార్పొరేటర్ కార్యాలయం పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను వెల్ఫేర్ సభ్యులు కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ స్వేచ్ఛను కాపాడుకోవడం అందరి బాధ్యత అని రోజా దేవి పిలుపునిచ్చారు.

## మల్కాజిగిరి నుంచి గోల్కొండ కోటకు తరలిన ఆర్ పీ లు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక పురస్కరించుకుని శుక్రవారం మల్కాజిగిరి జీహెచ్ఎంసీ కార్యాలయం నుంచి ఆర్ పీ లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులలో తరలి వెళ్లారు. గోల్కొండ కోట ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆర్ పీలు అక్కడ పోలీసు అధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## భూదేవి హిల్స్‌లో జాతీయ జెండా ఎగరవేసిన కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భూదేవి హిల్స్ కాలనీలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానిక బిజెపి నాయకులు, కాలనీ వాసులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశాన్ని గొప్పగా ఆవిష్కరించుకుందాం అన్నారు. 2047 వ సంవత్సరానికి గాను పదేళ్ల స్వాతంత్రం వరకు ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా భారతదేశాన్ని నిర్మించడంలో భారత ప్రధాని అడుగులు వేస్తున్నారని దానికి సంపూర్ణ మద్దతు ప్రతి భారతీయుడు తెలుపలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి గౌడ్, విట్టల్, రాము, సోమన్న, రజనీష్, శేఖర్, సురేష్, ఎత్తరి రమేష్, చంద్రన్న, జైపాల్, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం..
ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అభిలాష్ హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ప్రతిభ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు ఇంటర్నేషనల్ ప్రతిభ అవార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ సరోజనమ్మ ప్రకటనలో తెలిపారు. ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేసిన వారికి విశ్వమాత మదర్ థెరిస్సా ఇంటర్నేషనల్ ప్రతిభ పురస్కారం, తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ నేషనల్ ప్రతిభ పురస్కారం, స్వాతంత్ర్య ఉత్తమ ప్రతిభ పురస్కారం, స్వాతంత్ర్య సమర యోధుడు కొమురం భీమ్ ఉత్తమ ప్రతిభ పురస్కారం ,స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సమరయోధురాలు చాకలి ఐలమ్మ ఉత్తమ ప్రతిభ పురస్కారం తదతర మహనీయులు పేరిట పురస్కారాలతో సత్కరించి , వారి సేవలను అభినందిస్తూ వారిని ప్రోత్సహించడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు.సామాజిక సేవా, పర్యావరణ సంరక్షణ, చెట్ల పెంపకం, కాలుష్య నివారణ, ఆధ్యాత్మికం,జానపద శాస్త్రీయకళలు, సాహిత్యం సంగీతమ్,గానం, నాట్యం చిత్రకళ ఫోటో గ్రఫీ,నీటిని, దర్శకత్వం,విద్య, వైద్యం,క్రీడలు
, వృత్తి కళసినిమా రంగం షార్ట్ ఫిలిం యూట్యూబర్స్,గ్రామ సేవా సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ఎంపీటీసీలు,నాటన రంగం తదితర రంగాలకు చెందిన వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఆగష్టు 20 తేదీ 2025 వరకు తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. మరికొన్ని వివరాలకు 6302908528 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

**జాతీయ సమైక్యతకు ప్రతి పౌరుడు కృషి చేయాలి : మృహేందర్ న్యాయక్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుల స్పూర్తితో ప్రతి భారత పౌరుడు జాతీయ సమైక్యత పరిరక్షణకు కృషి చేయాలని దీనబంధు కాలనీ సొసైటీ అధ్యక్షుడు ఎం. మహేందర్ నాయక్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సొసైటీ కార్యాలయంలో కాలనీ వాసులతో కలిసి మహేందర్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి ఆవుల రాజు, వార్డు సభ్యుడు ఎల్లం నాయుడు, మోహన్ రావు, సుహాస్, రాంబాబు, బసవరాజు, గణేష్, లింగరాజు, సదానంద్, శ్రీనివాస్, సుదర్శన్, వెంకటేష్, భాస్కర్ రావు, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.



పంద్రాగస్టు 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మధురా నగర్ లో జాతీయ జండా ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు మరియు జాతీయ కౌన్సిల్ సభ్యురాలు శ్రీ మతి గీతా మూర్తి, పాల్గొన్నారు.అటు తర్వాత పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు. . వరసగా 12 వ సారి ఎర్రకోట పై నరేంద్ర మోదీ జాతీయ జండా ఎగరువేశారని, ఇలా ఇంకా వచ్చే ఏళ్లల్లో ప్రధాని గా ఎగురు వేస్తారని గీతా మూర్తి ఆశా భావం వ్యక్తం చేశారు:ముషీరాబాద్ మేజర్ న్యూస్



యూసఫ్ గూడా, శ్రీ కృష్ణ నగర్ ఏ బ్లాక్ లో ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా య్ ం క్ ం ల ం దండుబోయిన శ్యామ్ గంగాధర్ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ను ఎగురవేసి 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బస్తీ నాయకులు కనకయ్య, శాసనాల ఘలయ్య, చిట్టీ బాబు, అమర్ గుప్తా, వెంకట్ రెడ్డి, తన్నీరు ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు. సోమాజిగూడ / మేజర్ న్యూస్ :




79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పిసిసి కార్యదర్శి మరియు ఎల్బీ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ హస్తినాపురం డివిజన్ నందనవనం కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జువ్వగాని రాజు గౌడ్, సాయి మల్లేష్ నాయీ, పర్వతాలు, శ్రీశైలం, పాండు, సాయి యాదవ్, మధు, కాంతమ్మ, మల్లేష్, భవాని, యాదమ్మ, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్



మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో...మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జాతీ య జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. వివిధ విభాగాల అధికారులకు, కార్పొరేటర్లకు, మల్కాజిగిరి ప్రజలకు స్వాతం త్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జాతీ య స్పూర్తితో రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను శోభాయమానంగా, శాంతియు తంగా నిర్వహించుకోవాలని ఆమె సూచించారు. ఈ వైద్యాధికారిణి డాక్టర్ కె. మంజుల, శానిటరీ సూపర్ వైజర్ చింత శ్రీనివాస్, బాల శ్రీనివాస్, సంగీత, ఉమామహేశ్వరి, పట్టణ ప్రణాళిక అధికారి దయానంద్ ఆర్టికల్చర్ ఆఫీసర్ నరసింహారెడ్డి, అజయ్ ఏఎంసీలు ఇంజనీరింగ్ విభాగం అధికారులు లక్ష్మణ్, మహేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 'రెసోనెన్స్'లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : రెసోనెన్స్ పటాన్‌చెరు క్యాంపస్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని 'రైజింగ్ విత్ ప్రైడ్ – లీడింగ్ విత్ పర్పస్' అనే అంశంతో జరిపారు. ఈ వేడుకలో 'భారత్ దర్శన్ – చక్ర నిర్మాణం' ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శనలో విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో రంగు రంగుల వర్ణ చిత్రాలతో భారత దేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని, ఐక్యతను అద్భుతంగా ఆవిష్కరించారు. దేశం సహనశక్తి, ప్రగతి, భవిష్యత్తు పట్ల ఉన్న దృక్పథాన్ని ఇది ప్రతిబింబించింది.



వెస్ట్ వెంకటేశ్వర నగర్ లో..
మల్కాజిగిరి, మేజర్ న్యూస్: 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను వెస్ట్ వెంకటేశ్వర నగర్ లో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కాలనీలో జాతీయ జెండాను ఎగుర వేసి, గౌరవ వందనం చేశా రు. ఈ కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ సూర్య ప్రకాష్, కోశాధికారి అరుణ్, సతీష్, వినోద్, బుజ్జి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : 79వ స్వతంత్ర స్వాతంత్ర్య పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తా ( గుడ్ విల్ హోటల్ ),సుభాష్ చంద్రబోస్ కాలనీ,వాంబే కాలనీ, ఏ.ఎస్ రాజు నగర్ కమ్యూనిటీ హాల్ శేరిలింగంపల్లిఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ %ూ% సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరై జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



ఉల్ఫత్ నగర్ , హనుమాన్ నగర్ లలో...మల్కాజిగిరి, మేజర్ న్యూస్: 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను పురస్క రించుకుని బీఆర్ఎస్ మల్కాజిగిరి మైనారిటీ సెల్ కార్యదర్శి హబీబుద్దీన్ పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు. మౌలాలి ఉల్ఫత్ నగర్ లోని 'నూరి అబ్రారీ స్కూల్ లో కరస్పాండెంట్ అల్హాజ్ మొహమ్మద్ మహ బూబ్ హుస్సేన్ (నవాబ్ సాహెబ్) ఆధ్వర్యం లో, అదే విధంగా హనుమాన్ నగర్ లోని అరబియా ఫైజుల్ ఉలూమ్ కరస్పాండెంట్ మహమ్మద్ ముంతాజ్ ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యక్రమాలలో హబీబుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాలను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. ఈ కార్య క్రమాలలో మహ్మద్ సాధిక్, మహ్మద్ షౌకత్, మహ్మద్ షరీఫ్, మహ్మద్ సజ్జాద్, మహ్మద్ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో జాతీయ జెండా ఎగుర వేసిన కార్పొరేటర్ శ్రవణ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగామల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పలు కాలనీ లు, బస్తీలలో కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ కుమార్, సీనియర్ నేత ఊరపల్లి రాంబాబు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవందనం సమర్పించారు. అనంతరం ఓల్డ్ మల్కా జిగిరి హనుమాన్ వ్యాయా మశాలలో నిర్వ హించిన రక్తదాన శిబిరంలో కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొన్నారు.



చందాబాగ్ కాలనీలో...
మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి చందాబాగ్ కాలనీలో 79 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని కాలనీ అధ్యక్షుడు మద్దూరు దుర్గేష్ ఆధ్వర్యంలో జాతీ య జెండా ఎగుర వేసి గౌరవ వందనం చేశా రు. ఈ కార్యక్రమంలో నాయకులు మహ్మద్ ఉస్మాన్, వంశీ ముదిరాజ్, బుడంపల్లి శీనివా స్ గౌడ్, బాలస్వామి, రాందాస్ రాజు, జానీ సాగర్, సత్యనారాయణ,బాల్ రెడ్డి, బి.స్వా మి, జంగయ్య, రాజేందర్, కిరణ్, సురేష్, మోహిన్, నర్సింహా, బాబు సుల్తాన్, శ్రీధర్, సాబర్,వహెబ్, గౌస్, బుల్లబ్బాయి, తదితరులు పాల్గొన్నారు



వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో...
మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకు డు మనోహర్ హజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫోరమ్ జర్నలిస్ట్ మనోహర్, వీ హెచ్ పీఎస్ నాయకులు మషాపాక. రమేష్, తప్పెట్ల నవీన్, కె.బి. జయహరి, పి.రజిత, పవన్, పరుశురాం, శ్రీనివాస్, వై.రాము, ఆర్.జ్యోతి, జి.శోభ, సరస్వతీ, సూరజ్, శేషాద్రి, సుజాత తదితరులు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ హైదరాబాద్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్. వేణుగోపాల నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య ఫలాలను అనుభవించడమే కాదు... సమాజ సేవలో కూడా అందరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా మాట్లాడిన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల నాయుడు, రవికాంత్ రెడ్డి సూచించారు. స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందేలా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. శాంతి, సౌభ్రాతృత్వం కొనసాగించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రావు, వనజ, సంయుక్త కార్యదర్శులు రమేష్ వైట్ల, హరిప్రసాద్, ట్రెజరర్ రాజేష్, ఈసీ సభ్యులు రమాదేవి, వసంత్, శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హైదరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సెంటర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సెంటర్ చైర్మన్ ఎస్. శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించారు. కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఖజాంచి అశ్విన్ త్యాగి, మాజీ చైర్మన్ భూపేందర్ సింగ్, ఆల్ ఇండియా ఖజాంచి సచితానంద రెడ్డి, మాజీ ఆల్ ఇండియా చైర్మన్ ఎస్.ఎన్. రెడ్డి, మాజీ ఆల్ ఇండియా చైర్మన్ సీనయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన నాయకులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకుంటూ, నేటి తరానికి దేశభక్తి, సేవాభావం అవసరమని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దేశభక్తి గీతాలు, జాతీయ ఏకత్వాన్ని ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాల్గొన్న సభ్యులు దేశ అభివృద్ధిలో నిర్మాణ రంగం పాత్రను గుర్తుచేసి, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. దేశ జెండాకు వందనం చేస్తూ "వందే మాతరం" నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది.

# హెచ్ఎండిఏలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఎగురవేసిన హెచ్ఎండిఏ కమిషనర్ సరఫరాజ్ అహ్మద్






హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశభక్తితో, ఘనంగా జరుపుకుంది. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఐఏఎస్, జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అధికారులు మరియు సిబ్బంది సమక్షంలో ప్రసంగించారు.తన ప్రసంగంలో, స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులు అర్పించిన కమిషనర్ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన వారి త్యాగాలను గుర్తు చేశారు. హెచ్ఎండీఏ చేపడుతున్న ప్రస్తుత, భవిష్యత్ ప్రాజెక్టులను వివరిస్తూ, ఎలివేటెడ్ కారిడార్లు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ మాస్టర్ ప్లాన్%-%2050, మరియు సరస్సులు, ప్రజా ప్రదేశాల అభివృద్ధిపై ముఖ్యంగా వివరించారు. స్వాతంత్ర్యం అనేది మనకు వారసత్వంగా లభించిన ఒక హక్కు మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడు కాపాడాల్సిన, పోషించాల్సిన ఒక బాధ్యతగా పేర్కొన్నారు.జాయింట్ కమిషనర్ శ్రీ శ్రీవత్స కోటా, ఐఏఎస్, కూడా ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, దేశ నిర్మాణంలో సామూహిక కృషి యొక్క ప్రాముఖ్యతను, నగర మౌలిక వసతులు మరియు పర్యావరణ అభివృద్ధిలో హెచ్ఎండీఏ పాత్రను వివరించారు.ఈ వేడుకలలో భాగంగా, మెట్రోపాలిటన్ కమిషనర్ తమ సేవా రంగాలలో ప్రతిభ కనబరిచిన హెచ్ఎండీఏ అధికారులకు మరియు సిబ్బందికి అభినందన పత్రాలు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమం, అభివృద్ధి చెందిన, శాశ్వతమైన మరియు సమగ్ర హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని నిర్మించేందుకు అందరూ పునఃబద్ధతతో ముందడుగు వేసే సంకల్పంతో ముగిసింది.

## ఎందరో మహానుభావులు పోరాట ఫలితమే స్వాతంత్ర్య ఫలాలు: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఎందరో త్యాగధనులు, మహానుభావులు చేసిన పోరాట ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్కా జిగిరి నియోజకవర్గంలోని మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ళ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే జాతీయ జెండాను ఎగుర వేసి, గౌర వ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలకు ఆయన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శు భా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరుశురాం రెడ్డి, కరంచంద్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, జీకే హనుమంతరావు, జేఏసీ వెంకన్న,తోట నరేందర్ రెడ్డి, అమీను ద్దీన్, ఇబ్రహీం, జోగు శ్రీనివాస్, హబీబుద్దీన్, వంశీ ముదిరాజ్, గౌలీకర్ దినేష్ కుమార్, నవాబ్, చిందం శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, శివగౌడ్, సాయిగౌడ్ పాల్గొన్నారు.



## మహనీయుల త్యాగ ఫలమే స్వాతంత్ర్యం

**-పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ**



అమీర్ పేట,మేజర్ న్యూస్: ఎందరో మహనీయుల త్యాగ ఫలమే భారత స్వాతంత్ర్యం అని పీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అమీర్ పేట,సనత్ నగర్ డివిజనుల్లోని పలు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఎంతో మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా విడిచారన్నారు. బ్రిటీషువారి తూటాలకు ఎదురోడి భారతీయులకు స్వాతంత్ర్యాన్ని సాకారం చేశారన్నారు.అటువంటి మహనీయులను స్మరించుకోవడమే కాకుండా వారి త్యాగాల స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి భారతీయ పౌరుడిపై ఉందన్నారు.వారి ఆశయాలకు అనుగుణంగా భారతావని నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. మహనీయుల స్వప్నాన్ని సాకారం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పని చేస్తోందన్నారు.అణగారిన,అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అనేక రకాల సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలుపరుస్తూ దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలనపై రాష్ట్రంలోని సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు.

## సమరయోధుల పోరాట బలం

**- అమరవీరుల త్యాగఫలం - బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం**



ఉప్పల్, మేజర్ న్యూస్ : మన స్వాతంత్ర్య దినోత్సవం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కాప్రా మరియు ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకునిభారత జాతి విముక్తి పొందిన చారిత్రాత్మకమైన రోజు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్ ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజు కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ , దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్ , శ్రీవాణి వెంకట్ రావు ,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , శ్రీనివాస్ రెడ్డి, పావని రెడ్డి గంధం నాగేశ్వర్ రావు , అధికారులు,BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : శ్రీ పనస సంతోష్ కుమార్, వార్డ్ 4 బి ఆర్ ఎస్ నాయకుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎల్ఐసి కాలనీ నుండి, అధ్యక్షుడు దుబ్బాక కిషన్ రావు, గుప్తా, కోటి రెడ్డి, రవి రతన్, మంగా దయానంద్, ప్రశాంత్ స్వర్ణకర్, ఎం నాగభూషణం, అనూప్ కపాడియా, రత్న కుమార్ మరియు సమీపంలోని కాలనీ నాయకులు కూడా హాజరయ్యారు.




స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉప్పల్ లోని శ్రీనివాస హైట్స్ లో జరిగిన ఇండిపెండెన్స్ డే కార్యక్రమంలో బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ వారు క్యాన్సర్ అవేర్నెస్ ప్రోగ్రాం లిక్యాన్సర్ హటావో దేశ్ కి బచావో అనే నినాదం తో కార్యక్రమం జరపడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి మరియు చిలుకనగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ , కాలని వాసులు BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఉప్పల్, మేజర్ న్యూస్ :

## భారీ వర్షాలకు కూలిన స్టేట్‌హోం ఉత్తరం వైపు గోడ



వెంగళరావునగర్, మేజర్న్యూస్: ఇటీవల వరుసగా కురిసిన భారీ వర్షాలకు స్టేట్ హోం ఉత్తరం వైపు గోడ కూలిపోయింది. ఇది ఉత్తరం వైపు ఉండే మధురానగర్‌లోని ఇంటి నెంబరు సీ-48కు కామన్ వాల్ . కాగా గోడ కూలిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. వీలైనంత త్వరలో సంబంధిత అధికారులు ఈ గోడ శకలాలలను తొలగించి కొత్త గోడను నిర్మించాలని కాలనీ వాసులు, వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు కోరుతున్నారు.

సూర్య
www.suryaa.com
హెల్పర్స్ కావలెను
ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషన్ సెక్షన్‌లో
పనిచేయుటకు హెల్పర్స్ కావలెను
ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072



సుభాష్ నగర్ లో... మల్కాజిగిరి, మేజర్ న్యూస్: 79 వ స్వాతంత్ర్య దినో త్సవం సందర్భంగా శుక్రవారం మౌ లాలి సీఐ సైదులు సుభాష్ నగర్ లో జాతీయ జెండాను ఎగుర వేసి, గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా మౌలాలి డివిజన్ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, ఎంఎ ఖుద్దూస్, సాధిక్, ఖాజా, జహంగీర్,మన్నన్, షాహీన్ తదితరులు పాల్గొన్నారు

### నేరేడ్ మెట్ లో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నేరేడ్ మెట్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగుర వేసి, గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ఎం. ప్రసాద్ యాదవ్ మైనంపల్లి హన్మంతరావును కలిసి 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ జితేంద్ర నాథ్, మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు ఎస్ ఆర్ ప్రసాద్, ఇందిరా ప్రియదర్శిని, తదితరులు పాల్గొన్నారు.

## విరించి ఆదాయం పెరుగుదల

హైదరాబాద్, మేజర్ న్యూస్: విరించి లిమిటెడ్ 2025 జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికంలో రూ. 79.77 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో నమోదైన రూ. 76.30 కోట్లతో పోలిస్తే 5.8 శాతం వృద్ధితో పెరుగుదల చూపింది. ఫిన్‌టెక్ వ్యాపారం 'క్యూఫండ్' గత కొన్ని త్రైమాసికాలుగా యూఎస్ మార్కెట్లో అద్భుతమైన వృద్ధిని సాధించింది, చెక్‌ఎన్‌గో, మనీట్రీ అనే కొత్త కస్టమర్లు చేరడంతో మొత్తం క్లయింట్ల సంఖ్య 18కు చేరుకుంది. క్యూఫండ్, అమెరికా స్వల్పకాలిక రుణాలు, గృహ రుణాల రంగానికి ప్రత్యేకంగా రూపకల్పన చేయబడింది. రుణాల ఆమోదం, సర్వీసింగ్, రుణ వర్క్‌ఫ్లో మేనేజ్‌మెంట్ వంటి అన్ని సాంకేతిక పరిష్కారాలను అందిస్తుంది. కంపెనీకి చెందిన మరో ముఖ్య అనుబంధ సంస్థ విరించి హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ అత్యాధునిక మౌలిక వసతులు, ప్రసిద్ధ వైద్యులను కలిగి ఉంది. రోగులకు మెరుగైన సేవలందించడం ద్వారా ఆదాయం, లాభాలను పెంచే దిశగా కృషి చేస్తోంది.విరించి కంపెనీకి క్యూఫండ్ అనే సాస్ (%ాశీట్‌ఖ్మితీవ ఖం ఖ ాావతీజఱఎవ%) ఫిన్‌టెక్ వ్యాపారం ఉంది. ఇది అమెరికాలో ప్రత్యామ్నాయ రుణదాతలకు సేవలు అందిస్తుంది. దీని భవిష్యత్తు వ్యూహాలను చర్చించేందుకు బోర్డు సమావేశం కానుంది. దీని వ్యాపారాన్ని ఒక ప్రత్యేక కంపెనీగా మార్చనున్నారు. తద్వారా ఇది స్వతంత్రంగా పని చేస్తుంది. దీంతో షేర్‌హోల్డర్ల విలువ పెరుగుతుంది. వ్యాపారంలో కొంత వాటాను ప్రైవేట్ పెట్టుబడిదారులు, వ్యూహాత్మక భాగస్వాములు, ఐపీఓ (పబ్లిక్‌లో షేర్లు) ద్వారా అమ్మవచ్చు. ఇలా వచ్చిన డబ్బును రెండు విషయాల కోసం ఉపయోగిస్తారు. అవి.. కంపెనీ రుణాలను తగ్గించడం, విరించి ఆసుపత్రుల వ్యాపారాన్ని పెంచేందుకు ఆరోగ్య రంగంలో పెట్టుబడి పెట్టడం. ఈ అంశంపై మరింతగా చర్చించేందుకు ఆగస్టు 22వ తేదీన సమావేశం ఏర్పాటు చేశారు.




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి ఎమ్మెల్యే కార్యాలయం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పద్మారావు.



సీతాఫలమండి, మేజర్ న్యూస్: స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ కంది శైలజ.

### మౌలాలి డివిజన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మౌలాలి పరిధిలోని పలు కాలనీలు, మురికి వాడల లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో నిర్వహిం చిన కార్యక్రమాలకు డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరిం చి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మౌలాలి డివిజన్ ప్రజ లకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో బీజేపీ సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్, డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు

మౌలాలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: 79 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మౌలాలి 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్లోని భరత్ నగర్, మొగల్ కాలనీ, గాంధీనగర్, మౌలాలి, సాదుల్ల నగర్,హనుమాన్ నగర్ మరియు పలు ప్రాంతాలలో కంటెస్టెంట్ కార్పొరేటర్ ఉమా మహేశ్వర్ యాదవ్ జాతీయ జెండా ను ఎగుర వేసి, గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా మౌలాలి డివిజన్ ప్రజలకు ఆమె, స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీని యర్ నాయకులు గున్నాల అరుణ్ గౌడ్, వెంకటేష్, హమీద్, మజర్, నర్సింగ్ రావు, కృష్ణ, గడ్డం సత్తన్న, ఫారూఖ్, మంద భాస్కర్, చందు, ఎల్లం, సలీం, నరసింహ, ముక్తార్, చరణ్, రహీముద్దీన్, మైముదా బేగం, భాను, సయ్యద్, భీమ్ రావు, మహమ్మద్, హరీష్, అరవింద, నవీన్, అభిలాష్, తనీష్, పవన్, శివాంగ్, నాని, రిషి, భరత్, దినేష్, రమేష్, అర్జున్ పాల్గొన్నారు.

### గౌతంనగర్ డివిజన్ లో జాతీయ జెండాను ఎగరవేసిన కార్పొరేటర్ సునీత రాము యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గౌతంనగ ర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ జాతీయ జెండాను ఎగరవేశారు. డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్, యాదవ నగర్, వాణి నగర్, భవాని నగర్, ఇందిరా నెహ్రూ నగర్, రామాంజనేయ నగర్ మిర్జాలగూడ, రాజా నగర్, మల్లికార్జున నగర్, గోపాల్ నగర్ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మూడు రంగుల జెండాను ఎగురవేసి గౌతమ్ నగర్ డివిజన్ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### జవహర్ నగర్ కాలనీలో జాతీయ జెండా ఎగుర వేసిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్పొరే టర్ వై.ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజ రై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, సత్యమూర్తి, కిషోర్, జోహార్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నారాయణ, మల్లేష్ గౌడ్, పల్లె విజయ్ కుమారి, జవహర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఆధ్వర్యంలో.... మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అతిథిగా హజరై జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్ జితేంద్రనాథ్,లక్ష్మికాంత్ రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, డివిజన్ల అధ్యక్షులు, నాయకులు సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, నోరి సత్యమూర్తి,పోతుల వినోద్ యాదవ్, యూసఫ్, లింగం, మహిళా అధ్యక్షు రాలు రోజారమణి, ఆశ, భాగ్యారాణి, సీనియర్ నాయకులు బీకె శ్రీనివాస్, గుండా నిరంజన్, పీవీ సత్యనారాయణ, ఎంజీకె నయూమ్ ఖాన్, చంద్ర శేఖర్, సానాది శంకర్, వెంకటేష్, అలీ, షకీల్, విజయలక్ష్మి, మైముదా బేగం పాల్గొన్నారు.

## 18న ఆరోగ్య శిబిరం .!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్:గవర్నర్ గిష్ణు దేవ్ వర్మ వికలాంగులు మరియు సామాజిక సాధికారత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మార్గదర్శకత్వంలో రాజ్‌భవన్, డిసేబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్రాంచ్ మరియు అగర్వాల్ సేవాదళ్ బద్రివిషెల్ పన్నాలాల్ పిట్టి ట్రస్ట్, మహావీర్ వికలంగ్ సహాయత సమితి, రామ్‌దేవ్ రావు హాస్పిటల్ ట్రస్ట్. 18న ఉదయం 8 గంటల నుండి సోమాజిగూడలోని సాంస్కృతిక భవన్ రాజ్‌భవన్‌లో ఉచిత శస్త్రచికిత్స మరియు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ప్రొఫెసర్ డాక్టర్ విజయ్‌భాస్కర్ ఆర్గ్ చైర్మన్, ఎం బీమ్ రెడ్డి చైర్మన్ ఐఆర్‌సిఎస్ హైదరాబాద్. డాక్టర్ కీర్తన నారి ఫౌండేషన్. డాక్టర్ కమలకర్ కె. శరద్ పిట్టి. జన జాగృతి.తెలంగాణ అంతటా వికలాంగులను డిసేబుల్ కార్పొరేషన్ తెలంగాణ ప్రభుత్వం సమీకరిస్తుంది. కృత్రిమ అవయవాలు కాలిపర్లు మరియు వికలాంగుల వైకల్యాల ఉచిత శస్త్రచికిత్స దిద్దుబాటు మరియు సాధారణ ఆరోగ్య శిబిరం. ఉచిత ఔషధం ఉచిత ప్రయోగశాల పరీక్షలు కంటి చెకప్ అద్దాలు అందించబడతాయి. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని వికలాంగులు ఉచిత ఆరోగ్య శిబిరానికి హాజరై సేవలను ఉపయోగించుకోవాలని అభ్యర్థిస్తున్నారు నిర్వాహకులు



లైబ్రరీ లో మువ్వన్నెల జెండా...!హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు. జరి గాయి లైబ్రరీ ఉద్యోగులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు:ముషీరాబాద్ మేజర్ న్యూస్



79వ స్వతంత్ర దినోత్సవ సం దర్భంగా సోమా జిగూడ డివిజన్లోని రాజీవ్ గాంధీ చౌర స్తాలో జాతీయ పతాకాన్ని ఎగు రవేసిన సోమా జిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారికేలా నరేష్ కుమార్ . దినేష్ , విశ్వనాథ్, రాజు యాదవ్, ఇబ్రహీం. ప్రవీణ్, పరమేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు. సోమాజిగూడ /మేజర్ న్యూస్ :

### మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరిప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు గాంధీ పార్క్ లోని ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ కార్యదర్శి విశాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా సహచర జర్నలిస్ట్ లతో కలిసి జాతీయ జెండాకు వారందరూ గౌరవ వందనం చేశారు. భారత దేశ స్వాతంత్రం కోసం వీరోచితంగా పోరాడి తమ ప్రాణాలు బలిదానం చేసిన ఎందరో మహనీయుల త్యాగఫలితమే నేడు మన మందరం అనుభవిస్తున్నామని ఆనాటి స్వాతంత్ర్య సమర యోధులను జర్నలిస్ట్ లుస్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంగ మేష్, తేజ, మనోహర్, రమణారెడ్డి, కృష్ణమూర్తి , పవన్ మహేందర్, శివ, జ్యోతి కుమార్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మౌలాలి యుపీహెచ్ సీ ఆధ్వర్యంలో... మల్కాజిగిరి, మేజర్ న్యూస్: 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఆసుపత్రి ప్రాంగణంలో యుపీహెచ్ ఇన్ ఛార్జ్, డాక్టర్ ప్రత్యూష జాతీయ జెండా ను ఎగుర వేసి, గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆమె, తన సిబ్బందికి, మౌలాలి డివిజన్ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ సరోజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఇండిపెండెన్స్‌డే హైదరాబాద్ గ్రంధాలయ సంస్థ పూర్వ అధ్యక్షురాలు కే ప్రసన్నా రామ్మూర్తి ఇండిపెండెన్స్ వేడుకల్లో పాల్గొ న్నారు. ముషీరాబాద్ మేజర్ న్యూస్

# మధురానగర్‌లో ఘనంగా అక్షరజ్యోతి వేడుకలు

## ▶▶ 159 మంది పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు
## ▶▶ అందజేసిన మధురానగర్ కాలనీ అసోసియేషన్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో అక్షరజ్యోతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కాలనీలోని సాగి రామకృష్ణం రాజు సామాజిక భవనంలో జరిగిన ఈ వేడుకలకు కాలనీ వాసులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అల్లూరి సీతారామరాజు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేర్లతో ప్రతియేటా ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఈ అక్షరజ్యోతి వేడుకల్లో అందించారు. పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువును మధ్యలో ఆపేయకూడదని మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి వారు ఈ విధంగా వారికి సహకరిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ ఏడాది 159 మంది విద్యార్థినీ విద్యార్థులకు 8 లక్షల 81 వేల రూపాయల వరకు స్కాలర్‌షిప్‌లను అందించామని వారు తెలిపారు. ఇందులో దాతలు 1 లక్షా 36 వేల 300 రూపాయల సాయం అందించగా, సంక్షేమ సమితి వారు 7 లక్షల 44 వేల 700 రూపాయలు సమకూర్చి మొత్తం 8 లక్షల 81 వేల రూపాయల విలువైన స్కాలర్‌షిప్‌లను విద్యార్థులకు అందజేశారు. ఇది ఒక మహత్తర కార్యం, మహోన్నత సహకారం. కాగా సావిత్రమ్మ అనే కాలనీ నివాసి తానొక్కరే స్వయంగా తన భర్త డాక్టర్ బాపిరాజు పేరుమీద 3 లక్షల రూపాయలు సాయం అందించగా వాటిని బ్యాంకులో ఎఫ్‌డీ చేసి, దాని ద్వారా వచ్చే వడ్డీని విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్‌ల ద్వారా సాయం అందించాలని కోరారని, తాము అదేవిధంగా ఆ డబ్బును పేద విద్యార్థుల సహాయార్థం వినియోగిస్తున్నట్లు అసోసియేషన్ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా దాత సావిత్రమ్మ, పలువురు అసోసియేసన్ నేతలు మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకుని ఉన్నత స్థితికి వెళ్లి తోటి వారికి సాయపడాలని సూచించారు. సావిత్రమ్మ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, ప్రతి మహిళ తమ పిల్లలను దేశ భక్తులు, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి అధ్యక్షులు ఎం.ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు, ఉపాధ్యక్షులు ఎన్.వి.మనోహర్‌రావు, కోశాధికారి సుగుణ, సంయుక్త కార్యదర్శి హనుమంతరావు తదితర నేతలు, కార్యవర్గ సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

▶▶ జాతీయ జెండాను ఆవిష్కరించిన కటికరెడ్డి అరవింద్‌రెడ్డి

▶▶ కాలనీ వాసులకు శుభాకాంక్షలు తెలిపిన కాలనీ అధ్యక్షుడు పి. కృష్ణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు కాలనీ వాసులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పి. కృష్ణ, ప్రధాన కార్యదర్శి యం. లక్ష్మణాచారి, ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, ట్రెజరర్ బొమ్మరాజు శ్రీను, జాయింట్ సెక్రటరీ జికె బాలరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాస మహేష్, గౌరవ అధ్యక్షులు రామాచారి, సలహాదారుడు రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మధురానగర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కాలనీ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయం (డి-110) వద్ద జరిగిన ఈ వేడుకల్లో సంస్థ ఉపాధ్యక్షులు ఎన్.వి.మనోహర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు వక్తులు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందేలా కృషిచేయాలని సూచించారు. వేడుకల్లో అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు, కోశాధికారి సుగుణ, జాయింట్ సెక్రటరీ హనుమంతరావు, కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో థాలసేమియా నిర్మూలనకు అంకితం




బంజారాహిల్స్,మేజర్ న్యూస్ :హైదరాబాద్‌లో ఆకన్ సంస్థ, బ్లడ్ వారియర్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక కార్యక్రమం "ఆహ్వానం"ను విజయవంతంగా నిర్వహించింది. థాలసే మియా రహిత భారత నిర్మాణా నికి మద్దతుగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పౌరులు, సామాజిక కార్యకర్తలు, దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రోజంతా సాగిన ఈ వేడుకలో థాలసేమియా పై అవగాహన కార్యక్రమాలు, నిధుల సేకరణ, సంప్రదాయ వంటకాల విందు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆకన్ వ్యవస్థాపకుడు నిహాల్ రెడ్డి గుర్రాల, "ఆహ్వానం సమాజానికి తిరిగి ఇవ్వాలనే సంకల్పంతో మొదలైంది. ప్రతి సంవత్సరం ఇంత మంది ఒకే లక్ష్యంతో కలుసుకోవడం ఆనందంగా ఉంది" అని అన్నారు.బ్లడ్ వారియర్స్ ఫౌండేషన్‌కి చెందిన కృష్ణ, "ఇలాంటి వేదికల ద్వారా మరింత మందికి చేరుకొని అవగాహన పెంచడం సాధ్యమవుతుంది" అని తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవ ఆహ్వానం, ఆతిథ్యం, సంస్కృతి, సామాజిక బాధ్యతలను కలిపిన ఒక అర్థవంతమైన వేదికగా నిలిచింది.

## వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం భవనం వద్ద జరిగిన కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఆర్. జగదీష్‌కుమార్‌గుప్తా జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన అమరులను స్ఫూర్తిగా తీసుకొని యువత శాంతి సమాజం కోసం ముందుకు సాగాలని ఈసందర్భంగా నివాసుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కె. సంజయ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం అడ్వైజర్ బి. అశోక్‌కుమార్‌గౌడ్, అసోసియేట్ ప్రసిడెంట్ బీరం శ్రీధర్, ఉపాధ్యక్షులు ఎంపి నరసింహరాజు, సంయుక్త కార్యదర్శి కాటం క్రాంతిగౌడ్, శ్రీ దర్ నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయికిరణ్‌గౌడ్, ఇంద్రసేనారెడ్డి, కల్చరల్ సెక్రటరీ దిలీప్ రాజన్, సభ్యులు సత్యనారాయణ, వెంకటేష్, వనస్థలిపురం సీనియర్ సిటిజన్ ఫోరం అడ్వైజర్ అశోక్‌రాజు, అధ్యక్షుడు పి. రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. రాంప్రసాద్, కోశాధికారి కె. కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు బోడ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ డివిజన్ ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డివిజన్ పరిధిలోని శివాజీ నగర్,వేమన కాలనీ, శంకర్ నగర్ ఫేస్ 1, శంకర్ నగర్ ఫేస్ 2, పి జి ఆర్ స్టేడియం, వెంకటాద్రి కాలనీ లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డీ పాల్గొని డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి , నాయకులు కార్యకర్తలతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు..అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను వారు చేసిన త్యాగాలు స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం పాలన నుంచి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణ త్యాగం చేశారని ఆ సమర ఫలమే స్వతంత్ర భారత ఆవిర్భావం అన్నారు..సమాజంలో అసమానతలు తొలగించి మహాత్ములు చూపిన దారిలో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో గురుచరణ్, అక్బర్ ఖాన్, నాగరాజు,యూసఫ్ వరలక్ష్మి ,భవానీ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొని డివిజన్ పరిధిలోని జెపి నగర్, ఎఫ్సీఐ కాలనీ, శ్రీరంగా పురం, శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ, నడిగడ్డ తాండ, సుభాష్ చంద్రబోస్ నగర్, మయూరి నగర్, ఏం ఏ నగర్, స్టాలిన్ నగర్, ప్రశాంత్ నగర్,ఏఎస్ రాజు నగర్, నాగార్జున ఎనక్లేవ్, కె కె ఎనక్లేవ్, కృషి నగర్, స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగధనులందరికీ జోహార్లు అర్పిస్తూ, ఎందరో మహానుభావులు త్యాగఫలం అన్నారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీల వాసులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంగళరావునగర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-జెండావిష్కరణ చేసిన దేవిరెడ్డి నాగార్జున రెడ్డి




వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ కాలనీ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాలనీలోని అసోసియేషన్ కార్యాలయం వద్ద జరిగిన ఈ వేడుకలకు ప్రముఖ పారిశ్రామిక వేత్త దేవిరెడ్డి నాగార్జునరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన దేశ అభ్యున్నతి కోసం పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు చిలకల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు అర్జున్, పీహెచ్‌ఎన్ ప్రసాద్, జి.రాజశేఖర్, కోశాధికారి సునిత, జాయింట్ సెక్రటరీ డి.ధనుంజయ, కే.రాజశేఖర్‌రెడ్డి, కే.శ్రీనివాస్, అజయ్, సోమ, నటరాజ్, రవికుమార్, సంతోష్, వెంకటరామిరెడ్డి, ఎం.ముత్తయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి వార్డు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు... - జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ వార్డు కార్యాలయంలో 79వ భారత స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ, భరతమాత చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల పోరాట పటిమతో స్వాతంత్రం లభించిందన్నారు. స్వాతంత్ర సమరయోధుల ఆశయాలకనుగుణంగా భారతదేశ ప్రజలంతా ఐకమత్యతో ముందుకు సాగాలన్నారు.ఎందరో మహాను భావుల కృషి,సేవా భావం కారణంగా మనకు స్వాతంత్ర్యం సిద్దించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు , కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ,కాలనీ వాసులకు, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...



**-దేశ సేవకు పునరంకితం కావాలి : సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి**

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిబ్బంది, ప్రజలందరికీ ముందుగా 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరూ దేశ సేవకు పునరంకితం కావాలన్నారు. స్వాతంత్ర పోరాటాన్ని గుర్తు చేసుకోవడం, భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు.పోలీసు అధికారులు జాతి సమగ్రత, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేసి మెరుగైన సమాజం దిశగా అడుగు వేయాలన్నారు.ఎందరో మహానుభావులు త్యాగఫలమే ఈరోజు మనందరం స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జడ్. సీపీ (ట్రాఫిక్) డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్, ఎల్%డ%ఓ డీసీపీలు మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్ జి, ఐపీఎస్, మేడ్చల్ డీసీపీ కోటి రెడ్డి, ఐపీఎస్, బాలంగనగర్ డీసీపీ కె. సురేష్ కుమార్, ఐపీఎస్, డీసీపీ రాజేంద్రనగర్ సీహెచ్ శ్రీనివాస్, ఐపీఎస్, శంషాబాద్ డీసీపీ బి. రాజేష్, సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, ఎస్బీ డీసీపీ సాయి శ్రీ, డబ్ల్యూ అండ్ సీఎస్డబ్ల్యూ డీసీపీ సృజన కర్ణం, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మాదాపూర్ ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హ్యుమానిటీస్ డీసీపీ సంజీవ్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, రోడ్ సేఫ్టీ డీసీపీ ఎల్.సి. నాయక్, ఏడీసీపీ (అడ్మిన్) రవిచందన్ రెడ్డి, సీఏఆర్ ప్రధాన కార్యాలయాలు ఏడీసీపీ షమీర్, సీఎస్డబ్ల్యూ ఏడీసీపీ శ్రీనివాస్ రావు, ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సెక్షన్ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అల్లాపూర్ డివిజ్ పరిధిలోని గాయత్రీనగర్ గాంధీ విగ్రహం వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవరింటి మస్తాన్‌రెడడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. – అల్లాపూర్, మేజర్‌న్యూస్



వెంగళరావు నగర్‌కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యములో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకులకు ముఖ్య అతిధులుగా ఎస్ఆర్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏసిపి ఎస్వి రాఘువేందర్‌రావు, సర్కిల్ ఇనస్పెక్టర్ టి.శ్రీనాధ్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. – అల్లాపూర్, మేజర్‌న్యూస్



79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్ వార్డు కార్యాలయంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు మొయినుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మొయినుద్దీన్, సుంకన్న, దేవరింటి మస్తాన్‌రెడ్డి, జమీర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. – అల్లాపూర్, మేజర్‌న్యూస్

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎస్ఆర్‌టి నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొట్టు శివ, భాషభాయ్, అబ్బాస్, పద్మక్క, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు. –బోరబండ, మేజర్‌న్యూస్

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు స్మరించుకుందాం : మిరియాల నరసింహ



అమీర్ పేట,మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కేవలం స్వాతంత్ర్య దినోత్సవం నాడే కాకుండా ప్రతిరోజూ స్మరించుకుందామని బల్కంపేట సంక్షేమ సంఘం సలహాదారు మిరియాల నరసింహ అన్నారు.శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అమీర్ పేట డివిజన్ బిజెఆర్ నగర్ గాంధీ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.వేడుకల్లో భాగంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట చరిత్రను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు.వారి త్యాగాలకు ఏమిచ్చినా విలువ తీర్చుకోలేమన్నారు. వారి ఆకాంక్షలను నెరవేర్చేలా భారత ప్రగతిలో భాగస్వాములవ్వాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం సభ్యులు ఎం.హనుమంత రావు, శంకర్ గౌడ్, అశోక్ యాదవ్, కె.రవి, నవీన్ కుమార్, వనం శ్రీనివాస్, గోవింద్ రాజ్ తదితరులున్నారు.

## ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఎగిరిన మువ్వన్నెల జెండా

**ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :అమ్ ఆద్మీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర నేతల ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. హిమాయత్ నగర్ లోని లిబర్టీ చౌరస్తాలో ఉన్న రాష్ట్ర కార్యాలయం ఎదుట జాతీయ పతాకాన్ని పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఎగరవేసి రాష్ట్ర ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధులు పోరాడిన ఆదర్శాలను ముందుకు తీసుకెళుతూ భగత్ సింగ్ మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రక్షించుకుంటామని డాక్టర్ దిడ్డి సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర నేతలు బుర్ర రాములు గౌడ్, విజయ్ మల్లంగి, ఎండి. మజీద్, నర్సింగ్ యమునా గౌడ్, హేమ సుదర్శన్ జిల్లోజు, సుధారాణి, దేవిక, రమ్య గౌడ్, ఆఫ్జల్ సలీం, ఎహసాన్, షాబాజ్, అజీమ్ బేగ్, అబ్దుల్ ముక్తాదిర్, సాదిక్, సతీష్, ఖాన్, సోహైల్, వివేక్, భాస్కర్, రహమాన్, ఎస్ యెన్. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ డివిజన్‌లో జెండా ఆవిష్కరణ...

చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్, కేఎస్ఆర్ ఎన్క్లేవ్ పలు కాలనీలలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గాంధీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ ల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు,అభిమానులు, శ్రేయభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలి ,మాదాపూర్,కొండాపూర్,హఫీజ్పేట్ డివిజన్ ల పరిధిలోని పలు కాలనీలలో స్థానిక నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## శేరిలింగంపల్లి జోన్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,ఆయా శాఖల అధికారులు ఏఈలు,ఈఈలు,డీఈ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల అడుగుజాడల్లో నడుద్దాం : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ వార్డు కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది మహనీయుల త్యాగం ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ మహనీయులు అడుగుజాడల్లో నడుద్దాం అన్నారు.విదేశీ పాలనలో నలిగిన భారతీయులకు కొన్నేళ్ల ఉద్యమంలో, అమరుల త్యాగ ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సుదర్శన్ నగర్ కాలనీ, శ్రీ మారుతీ నగర్, గోపినగర్ కాలనీ, ఆదర్శ నగర్, ఆదర్శ నగర్ కమిటీ హాల్, శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లింగంపల్లి బోరింగ్ వద్ద, తారానగర్ సన్ షైన్ స్కూల్, హుడా ట్రేడ్ సెంటర్, అంబేద్కర్ సర్కిల్ ఆర్జికే, ఎంపీపీ ఎస్ సురభి కాలనీ, హనుమాన్ యూత్ బాపునగర్, ఇందిరానగర్, గచ్చిబౌలి స్ట్రీట్ నం.1, గచ్చిబౌలి సర్కిల్ ఆటో యూనియన్, చిన్న అంజయ్య నగర్, ఆయా కాలనీలలో స్థానిక నాయకులతో, ప్రజా ప్రతినిధులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పుర ప్రముఖులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు, యువ నాయకులు, బస్తీ కమిటీ అధ్యక్షులు, బస్తీ కమిటీ మెంబర్లు, బూత్ కమిటీ మెంబర్లు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘం ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## భాగ్యరథి డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : భాగ్యరథి విద్యాసంస్థల ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా ఆకుల సతీష్ (సామాజిక కార్యకర్త), నేవలి వెంకట్ రెడ్డి (చైర్మన్, భాగ్యరథి ఇన్‌స్టిట్యూషన్స్), అకడమిక్ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ భాగ్యరథి డిగ్రీ కాలేజీ నవీన్ రాజ్ కారింగుల పతాకావిష్కరణ చేశారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ వేడుకలో దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఉత్సాహపరిచాయి. రాబోయే 2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థులు శక్తివంతంగా, సృజనాత్మకంగా ముందుకు సాగాలని అతిథులు ఆకాంక్షించారు

## గోషామహల్ నియోజకవర్గంలో జాతీయ పతకాన్ని ఎగురవేసిన స్థానిక ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్ః 79వ స్వా తంత్ర్య దినోత్సవాన్ని పుర స్కరించుకుని శుక్రవారం గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ నియోజ కవర్గంలోని పలు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఏగురవేసి ప్రసంగించారు. గౌలిగూడలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో గోల్కొండ జిల్లా మాజీ అధ్యక్షులు వి. పాండు యాదవ్‌తోపాటు పలువురు పార్టీ నేతలు,కార్యకర్తలు,బస్తీ సంఘాల నేతలు పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఏమ్మెల్యే టి. రాజాసింగ్ పాల్గొని త్రివర్ణ పతకాన్ని ఏగురవేశారు. ఈ కార్యక్రమంలో పలు బస్తీ సంఘాల నేతలు,బి.జె.పి. పార్టీ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో జాతీయ పతకాన్ని ఏగురవేసిన సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉస్మానియా ఆసుపత్రిలో జాతీయ పతకావిష్కణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ పాల్గొని జాతీయ పతకాన్ని ఏగురవేశారు. ఈ సందర్భంగా ఆయన అందరికి స్వాతంత్ర్య పోరాటం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ప్రొఫెసర్లు,ఆర్.ఎం.ఓ.లు,వైద్య నిపుణులు,డాక్టర్లు,నర్సులు,పారా మెడికల్ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం నాంపల్లి గృహకల్పలోని రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ కార్యాలయంలో కమీషన్ చైర్మన్ డా. జస్టీస్ షమీమ్ అక్తర్ పాల్గొని జాతీయ జెండాను ఏగురవేశారు. ఈ ఈ కార్యక్రమంలో సభ్యులు శివాది ప్రవీణ,నాన్ జ్యూడిషియల్ సభ్యులు బి. కిశోర్, కార్యదర్శి ఎ.ఎన్.కాంతి వెస్లీ,డిప్యూటీ రిజిస్ట్రార్ బి.వి.ఎ. విజయ్,అసిస్టెంట్ రిజిస్ట్రార్ మహ్మద్ షాహబుద్దీన్,పి.ఆర్.ఓ. పి. శ్రీనివాస్‌రావు, డి.ఎస్.పి. కె.రాములుతోపాటు కమీషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ నూతన విగ్రహావిష్కరణ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లోని సాయి అనురాగ్ కాలనీలో శుక్రవారం నూతనంగా జాతిపిత మహాత్మగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాయి అనురాగ్ కాలనీ సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాశీపురం రామ గౌడ్ మాట్లాడుతూ యువతకు గాంధి చూపించిన అహింస, శాంతి సహనం, సత్యాగ్రహ మార్గాలు అనుసరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సేవ సమితి కార్యనిర్వాహక సభ్యులు, రామకృష్ణ, దుర్గా శ్రీనివాస్, శ్రీధర్ గౌడ్, రాజ్ కుమార్, శ్రీనివాస్, నారాయణ గౌడ్, కశ్యప్, జితేందర్ రెడ్డి, అజయ్,సురేష్, కృష్ణంరాజు, కిరణ్ కుమార్ లను సమితి అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ అభినందిచారు. ఈ కార్యక్రమంలో బనారసీ బాబు, కాలనీ సహచర సంక్షేమ సంఘ ప్రతినిధులు జనార్దన్, శంకర్ రావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లాపూర్ డివిజన్ ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్







అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిదులుగా స్థానిక కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహముద్ గౌసుద్దీన్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఐలయ్య, డివిజన్ కో–ఆర్డినేటర్ వీరారెడ్డి, అబ్దుల్ హమీద్, జ్ఞానేశ్వర్, రాము యాదవ్, నాగరాజు, సయ్యద్ రియాజ్, అబ్దుల్ రజాక్, మాదవచారి, చాంద్‌భాయ్, సుభాన్, సయ్యద్ నసీర్, మల్లికార్జున్, శివ, యోగిరాజు, పర్వత్‌నగర్ అధ్యక్షుడు బాబా, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## త్యాగముర్తులను గుర్తుంచుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది : జవహర్‌నగర్ ట్రాఫిక్ సీఐ శివ శంకర్

### ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో జెండాను ఆవిష్కరించిన సీఐ



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగముర్తులను ఎప్పటికప్పుడు గుర్తుంచుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని జవహర్‌నగర్ ట్రాఫిక్ సీఐ కె శివ శంకర్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జవహర్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో జాతీయ పతాకాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశానికి అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి భారతీయుడు ప్రగతి సాధనలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు ఇంద్రారెడ్డి, జోజి, ఎఎస్సైలు అంజయ్య, శ్రీనివాస్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు






హయత్ నగర్, మేజర్ న్యూస్: పోలీస్ స్టేషన్లలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లోని ఎల్బీనగర్, హయత్ నగర్, నాగోల్ పిఎస్ లలో పోలీసు అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాంతాచారికి అఖిల భారత విశ్వకర్మ మహాసభ నాయకుల నివాళులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ మలి దశ ఉద్యమ తొలి అమర వీరుడు కాసోజు శ్రీ కాంతాచారి 38వ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలో ఉన్న శ్రీ కాంతాచారి విగ్రహానికి అఖిల భారత విశ్వకర్మ మహాసభ నాయకులు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి అవంచ మురళి, వర్కింగ్ ప్రసిడెంట్ గుండోజు గంగాధర్, సలహాదారులు దాసోజు లక్ష్మణ్, యూత్ నాయకులు కౌలె అభిషేక్, మహిళా కార్యదర్శి పెడిమెళ్ల జయశ్రీ, సనత్‌నగర్ మహిళా అధ్యక్షురాలు పుష్పలత, అబ్దుల్లాపూర్ మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి పాల్గొన్నారు.

## త్యాగధనుల ఆశయ సాధన కోసం యువత ముందుకు సాగాలి

### మమత, నిమిష నర్సింగ్ కళాశాలల కరస్పాండెంట్ టి. ఎస్ . బాబూరావు



వనస్థలిపురం, మేజంగ్‌న్యూస్ః వనస్థలి పురం లోని కృపా మెమోరియల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, మమతా స్కూల్ ఆఫ్ నర్సింగ్, నిమిషి స్కూల్ ఆఫ్ నర్సింగ్ లలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాలల కరస్పాండెంట్ అండ్ ప్రసిడెంట్ టి. ఎస్. బాబూరావు జాతీయ జెండాను ఆవిష్కరించి దేశానికి సాతంత్ర్యం మహాను భావులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారన్నారు. జాతీ నేతల ఆశయాల సాధనలో భాగంగా శాంతిసమాజ నిర్మాణం కోసం నేటి యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విధ్యార్డులు పాల్గొన్నారు.

## లిటిల్ ల్యాంబ్ చర్చిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన చర్చి ప్రసిడెంట్ టి. ఎస్ బాబూరావు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని లిటిల్ ల్యాంబ్ చర్చిలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చర్చి ప్రసిడెంట్ టి. ఎస్. బాబురావు జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ స్వాంతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుల త్యాగాలను గుర్తు చే శారు. చర్చ్ పాస్టర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జుర్జ్ ముల్లర్, భానుకిరణ్, జాన్ జయదాస్, రఘురామ్, జాకబ్ ప్రసాద్, కంఠ రమేష్, విజయలక్ష్మి లాజరస్, చర్చి సభ్యులు పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

- దేశ ప్రగతి కోసం కృషి చేద్దాం
- అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రె డ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సాగర్ కాంప్లెక్స్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగన్నాదం పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని అందులో భాగంగా దేశ ప్రగతి కోసం పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో కౌలె జగన్నాదం, సంకోజు లింగాచారి, అవంచ మురళి, గుండోజు గంగాధర్, దాసోజు లక్ష్మణ్, అభిషేక్, జయశ్రీ, పుష్పలత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.